స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ-92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 136 * హైదరాబాద్ 24-5-1963 శుక్రవారము * 6 పేజీలు 7 నయాపైసలు

27ఏళ్ళ నాడు జరిగిన సంఘటన

న్యూఢిల్లీ, మే 23

ఇప్పటికి ఇరవై ఏడు సంవత్సరాలక్రితం ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అనుకోకుండా గోవా వెళ్లారు. 1936వ సంవత్సరపు భారత ప్రభుత్వ శాసనం మేరకు ఏర్పాటుయిన ఎన్నికల సందర్భంగా దేశంలో చోటా పర్యటించినప్పుడు గోవాలో అప్పుడు ఎన్నికలు జరగలేదు కాని ఆయన ప్రయాణంచేస్తూ ఉండిన విమానం పెట్రోలు పోసుకోవడానికని మార్మగోవాలో దిగవలసి వచ్చింది. గోవాజాతీయ వాదులు హావుడిగా సన్మానం ఏర్పాటు చేశారు. పోర్చుగీసు అధికారుల్లో ఒకడు జాతీయ వాదులు సమర్పించిన స్వాగత పత్రాన్ని శ్రీ నెహ్రూ చేతులలోనించి లాగివేయడానికి కూడా ప్రయత్నించాడు. అదీ ఆనాడు జరిగింది.

లావోస్‌లో మళ్లీ విదేశీ జోక్యావసరం?

వియంటైన్, మే 23: జార్స్ మైదానంలో కమ్యూనిస్టు దళాలు, తటస్థ దళాలు పోరాట యుద్ధంలో చిక్కుపడి ఉన్నందున పాథెట్ లావో ప్రాంతంలోని పరిశీలకుల భద్రతకు తాము గ్యారంటీ యివ్వజాలమని లావోస్ విదేశాంగ మంత్రి అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు తెలిపారు. ముగ్ధశాంతి అనుకోటి శాంతి చర్చలు జరపాలన్న తన ప్రతిపాదనకు కమ్యూనిస్టులు ఒప్పుకపోతే లావోస్ సమస్యలో విదేశీకక్షులు మళ్ళీ జోక్యం తీసుకోవలసి ఉంటుందని ప్రధాని సౌవన్న ఫౌమా విలేకరులతో అన్నాడు.

భారత సైన్యాన్ని ద్విగుణీకృతం చేయడానికి పూనిక

తాము యు.ఎస్ నుండి ఆశించిన సహాయం గూర్చి టి.టి.కె. వివరణ

వాషింగ్‌టన్, మే 23

భారతదేశము కోరుతున్న సైనిక సహాయం ద్రవ్య ప్రాతిపదికపై గాక ఐటమ్‌వారీగా ఉన్నదని వీని వివరాలు పరిశీలింప బడినవని భారత ఆర్థిక మరియు రక్షణ సమన్వయ శాఖమంత్రి టి.టి. కృష్ణమాచారి నిన్న పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

రానున్న మూడు సంవత్సరాలలో తన సైనికబలాన్ని రెట్టింపుచేసుకోవడానికయి భారతదేశం సైనిక సహాయాన్ని కోరింది. తన సైన్యానికి కావలసిన ఆయుధసామాగ్రి ఉత్పత్తి వ్యవస్థను ఇదే కాలంలో ఏర్పరచుకొనదలుస్తున్నది. రేడియో కమ్యూనికేషన్‌ల విమానాశ్రయాలను విస్తరించుకోదలుస్తున్నది.

భారతదేశము రవాణా విమానాలను పైటర్ బాంబర్లను బాంబర్లను సరఫరా చేయమని కోరింది. భారతదేశానికి సూపర్‌సానిక్ జెట్ విమానాలు గూడా కావాలి.

శ్రీ కృష్ణమాచారి యునైటెడు స్టేట్సు ప్రభుత్వం బ్రిటన్ జపాన్‌లలో మిగులుగా ఉన్న యంత్రి పరికరాల భారతదేశము గ్రహించే అవకాశాల పరిశీలించమని సలహా ఇచ్చినటుల తెలిపారు. భారత సైన్యాన్ని రెండింతలు చేయడంలో వచ్చే సంవత్సరమే 66 శాతం పైన్యం పెంచబడుతుంది. మిగతా విస్తరణ కార్యక్రమం తరువాత పూర్తిచేయబడుతుంది. భారత విమానబలశక్తి గూడా 60 నుండి 70 శాతం పెంచబడుతుందని విమానాల సంఖ్యను పెంచడంతోపాటు నాణ్యత పెంచివేయబడుతుందని వీరు తెలిపారు.

దొంగగా మారిన వ్యాపారస్తునిఅరెస్టు

75 జొన్నల బస్తాలు 6 ఖాళీ సంచులు పట్టుబడి

హైదరాబాదు, మే 23

నగర 3వ మెజిస్టేట్ కోర్టులో మొన్న విచారణకు వచ్చిన ఒక పోలీసు కేసులో ఒక వ్యాపారస్తుడు దొంగగా యెలామారింది నిదర్శనపరిచే ఒక కథ వెలుగులోకి వచ్చింది. కథనివ రాలిది.

రామస్వరూప్ అనేవ్యక్తి ఒకగోదామును కౌలుకు తీసుకొన్నాడనీ; అతని వద్ద హరిద్వారీలాల్ అనే మరొక ఆసామి దానిని బాడుగకు తీసుకొన్నాడనీ కథలో తెలుపబడినది.

హరిద్వారీలాల్ తాను బాడుగకు తీసుకొన్న గోదాములో నిల్వవుంచిన 106 జొన్నబస్తాలలో 25 బస్తాలను యీ నెల 17న విక్రయించాడట. ఇతరులు తన గోదాము తలుపులు పగులగొట్టి దానిలోని 81 జొన్నల బస్తాలను అపహరించినట్లు తాను గమనించి అతడు పోలీసులకుఫిర్యాదు చేశాడు. సెంట్రల్ కైమ్‌స్టేషన్ అధికారులు యీ ఫిర్యాదును పురస్కరించుకొని జొన్నలబస్తాలచోరిని దర్యాప్తుచేశారు.

ఈ సందర్భంలో యిద్దరు పోలీసు సబ్‌ఇన్స్పెక్టర్లు నిజామాబాదుకు వెళ్ళి రామస్వరూప్‌ను అరెస్టుచేసి వానివద్ద 75 జొన్నలబస్తాలను 6 ఖాళీగోనె సంచులను స్వాధీనం చేసుకొని చార్జిషీటు దాఖలు చేసేవరకు రామస్వరూప్‌ను కోర్టు నిర్బంధంలోవుంచుటకు ఉత్తర్వు లివ్వబడినవి.

దక్షిణ మండల సమితి సమావేశం

ఈ నెల 28 న గ్రీన్ లాండ్సులో ప్రారంభం

హైదరాబాదు, మే 23

దక్షిణ మండలసమితి సమావేశం యీ నెల28న యిక్కడ జరుగుతుంది. ఈ సమావేశంలో పెక్కు చర్చనీయాంశాలు సభ్యులపరిశీలనకు రాగలవని తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్ తరపున రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కమ్యూనికేషన్ మంత్రి శ్రీ మీర్ అహ్మదు అలీఖాన్ సమావేశంలో పాల్గొంటారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. పి. పాయ్, ప్రణాళికశాఖ కార్యదర్శి శ్రీ సి, నరసింహన్ సలహాదార్లుగా వ్యవహరిస్తారు. దక్షిణ మండల సమితి సమావేశం యీ నెల 28వతేదీ ఉదయము 10-30లకు ముఖ్యమంత్రి అధికార నివాసమైన గ్రీన్‌లాండ్సులో జరుగుతుంది.

వరంగల్లులో పింగిలి వెంకట్రామారెడ్డి మహిళాకళాశాల

1963-64లో స్థాపించడానికి నిర్ణయం: పది లక్షల ఋణానికై అభ్యర్థన

వరంగల్, మే 23

పింగిలివారి భవనాలలో 1963-64 సంవత్సరమందు పింగిలి వెంకట్రామారెడ్డి మహిళా కళాశాలను ఏర్పాటుచేయడానికి ప్రాంతీయ వైద్య విద్యా సంఘ పాలకవర్గం నిర్ణయించింది.

కాకతీయ వైద్యకళాశాలలో గత వారంలో ప్రాంతీయ వైద్య విద్యా సంఘ పాలకవర్గ సమావేశం జిల్లాకలెక్టర్ శ్రీ శ్రీనివాసాచారి అధ్యక్షతన జరిగింది. 63-64 బడ్జెట్ ఆమోదించబడింది. వరంగల్ ప్రాంతీయ వైద్య విద్యా సంఘానికి 10 లక్షలు ఋణము మంజూరుచేయాల్సిందనికూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రాంతీయ సంఘాన్ని కోరడానికి కూడా తీర్మానించింది.

కాకతీయ వైద్యకళాశాలకయికలెక్టర్ శ్రీ శ్రీనివాసాచారి కృషిని పాలకవర్గం అభినందించింది.

12 బ్లాకులలో ప్యాకేజి పథకం

1963కారిఫ్ పంటకై వరంగల్ జిల్లాలోని 12 బ్లాకులలో ప్యాకేజిపథకాన్ని అమలుజరుపాలని గత ఆదివారం సమావేశమైన జిల్లాపరిషత్ స్థాయీ సంఘం నిర్ణయించింది. ఆ బ్లాకులివి: ఘనపూర్, మడికొండ, నర్సంపేట, వరదన్నపేట, మహబూబాబాదు, మరిపెడ, నర్సంపేట, పెద్దకొండ: ములుగ్, పరకాల, జనగామ, హసన్పర్తి.

63-64లో రైతులకు విత్తనాల పంపిణీకయి నమోదైన విత్తనాల ఉత్పత్తి దారులకు మేలురకము విత్తనాలను అందించే పథకం అమలునకు ఘనపూర్ బ్లాక్ ఎంపిక చేయడానికి నిర్ణయమైంది కూడా. ఆయిల్ ఇంజనులు, ఎలక్ట్రికు పంపింగ్‌సెట్లకొనుబడికయి కేటాయించబడిన రు. 45480 లను బ్లాకుకు రు. 2500 చొప్పున 17 బ్లాకులకివ్వాలనీ నర్మెట బ్లాకుకు రు.2960 ఇవ్వాలనీ నిర్ణయించబడింది.

కనిపూర్ నిలకుర్తి, నాగారం అలాన్ గ్రామాలనుండి ఖమ్మంలోని వరకు రోడ్లు మెటలింగ్‌కై రు. 47 వేలను జిల్లాపరిషత్తు స్థాయిసంఘం మంజూరుచేసింది. రు.11400 ఖర్చుతో పి.డబ్ల్యు.డి. రోడ్‌ను డి భద్రకాళి దేవాలయం వరకూ రోడ్డు నిర్మాణానికి గాను మంజూరీ ఇవ్వబడింది.

జాతీయ క్రమశిక్షణ పథకం

త్వరితంగా అమలు పరచాల్సిన ఆవశ్యకత

న్యూఢిల్లీ, మే 23

జాతీయ క్రమశిక్షణ పథకానికి సంబంధించిన ఆఫీసర్ల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ పి.ఎన్.క్రిపాల్ - జాతీయ క్రమశిక్షణ పథకానికి డైరెక్టర్ జనరల్ గూడా ఈయనే- జాతీయ క్రమశిక్షణ పథకాన్నిచురుగ్గా అమలు పరచాలని ఉద్ఘాటించారు. జనరల్ భాన్‌సింగ్ ఆరంభించిన ఈ మంచి పనిని అధికోత్సాహంతో అమలు పరచాలని గూడా ఆయన చెప్పారు.

ఈమారు శిక్షణ యివ్వటానికిగాను దేశంలో అన్ని రాష్ట్రాలనుంచి-ఒక్క మద్రాసు నుంచి తప్ప-మొత్తం 650 మంది శిక్షణార్థులను ఎన్నిక చేశారు.

1963 జూన్‌లో ఈ శిక్షణప్రారంభమౌతుంది. 6 నెలలపాటు శిక్షణ ఇవ్వబడుతుంది. ఒక్క సరిస్కా, బర్వాహాలోని సంస్థలు సంవత్సరంలో 2,600 మందిఅర్హతలుగల బోధకులను తయారు చేయగలవు. ఈ రెండు సంస్థలేగాక మరో 5 శిక్షణా కేంద్రాలు గూడా వున్నాయి. ఇవి ఒక్కొక్కటిసుమారు 400 మందికి శిక్షణ యివ్వగలవు. ఈ కేంద్రాలు ఒక్కసంవత్సరంలో 8000 మంది అర్హతలుగల బోధకులను తయారుచేయగలవు. శరీరవ్యాయామ బోధకులకు పునశ్చరణ తరగతులు ఈ కేంద్రాలవద్ద యేర్పాటు చేయబడినాయి. ఈ తరగతులు 3 నెలల పాటుంటాయి. ముందు రెండు సంవత్సరాలలోను సుమారు 25,000మంది శిక్షణ పొందిన బోధకులు పుండగలరని ఆశించబడుతున్నది.

నిడదవోలులో హత్య, ఆత్మహత్య

తాడేపల్లిగూడెం, మే 23

నిడదవోలుకు చెందిన బి. వెంకటేశ్వర్లు అనేవ్యక్తి గత వారంలో తన భార్య హనుమాయమ్మ (24 సంవత్సరాలు)ను హత్యచేసి నిడదవోలులో ఒక రైలు క్రిందపడి ఆత్మహత్య చేసుకొన్నట్లు తెలుస్తున్నది. (ఎ.ఎన్.ఎస్.)

తెలుగు తారల ప్రదర్శనల ద్వారా 10లక్షలు వసూలు

ప్రయాణపు ఖర్చులన్నీ తారలే భరించారట; నిర్వహణకైన ఖర్చు 30వేలు

హైదరాబాదు, మే 23

తెలుగు ఫిలిం తారలు విజయవాడ, హైదరాబాదు, కర్నూలు నగరాలలో మూడు దినాలు ప్రదర్శనలిచ్చి రాష్ట్రములో జాతీయ రక్షణ నిధికి 10 లక్షలదాకా సేకరించగలిగినట్లు నేడు తెలుపబడింది.

రాష్ట్ర పౌరరక్షణ సంఘ ఆధ్వర్యాన జరిగిన ఈ ఫిలింతారల ప్రదర్శనలకై అన్నిఖర్చులూ 30 వేలు దాటలేదని కూడా తెలుస్తున్నది.

ఫిలిం తారలు ఈ ప్రదర్శనలను ప్రచారరహితంగా నిర్దుష్టంగా నిర్వహించడానికిగాను తమ ఇతర కార్యక్రమాలన్నీ సర్దుబాటు చేసుకొని 3 రోజులపాటు రిహార్సల్స్ చేశారు-అప్పుడప్పుడు యీ రిహార్సల్స్ దృష్ట్యా కొందరు తారలు "కాల్‌షీట్స్" కూడా వదులుకున్నారట.

మద్రాసు నుండి వచ్చి ప్రదర్శనలు ఇచ్చిన తెలుగు ఫిలిం తారలు తమ ప్రయాణపు ఖర్చులన్నీ తామే భరించారు. దేశ ప్రయోజనాల లక్ష్యంతో ఈఖర్చులను తారలు తామే భరించడం ప్రశంసనీయమైన విషయము తారలు అందచేసిన యీ సేయూతను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అభిన దనలందజేస్తూ గణనీయమైన ప్రజా ప్రయోజన లక్ష్యాలకై ఇలాగే ప్రతియేడూ ఫిలిం తారలుతోడ్పాటు నివ్వగలరన్న ఆశాభావం వ్యక్తపరిచారు.

రక్షణనిధి వసూళ్ళ వివరాలు మరికొన్ని

హైదరాబాదు, మే 23

ఇంపీరియల్ టొబాకోకంపెనీఆఫ్ ఇండియా లిమిటెడ్ (హైదరాబాదు) డిస్ట్రిబ్యూటర్ మెసర్స్ టి. కృష్ణస్వామి మొదలియారు, మే 17వ తేదీన హైదరాబాదులోజరిగిన తెలుగుసినిమా తారల ఉత్సవప్రదర్శనంలో సిగరెట్లు విక్రయించగా లభించిన రు. 121-10 న. పైసల మొత్తాన్ని జాతీయ రక్షణ నిధికి సమర్పించారు.

హైదరాబాదులోని "గ్రీన్ లాండ్స్" లో, మే 20 వ తేదీన సుఖ్యమంత్రికి దొరువ విరాళాలు అందాయి: విరాళాలు ఆంధ్ర కాంగ్రెసు సంఘంవారు రు. 100/లు సమర్పించారు.

మే 20 వ తేదీ నాటికి "గ్రీన్ లాండ్స్" లో రు. 1,46,465.296 లరొక్కం రు.26,41,614.297లమేరకు చెక్కులు విరాళంగా అందాయి.

మే 17 వ తేదీతో ముగిసినవారములో స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు కార్యాలయానికి జాతీయ రక్షణనిధికివిరాళంగా 3 బంగారు ఉంగరాలు వచ్చాయి.

కృష్ణాజిల్లాలో మే 18 వ తేదీతో ముగిసిన వారంలో జాతీయ రక్షణ బాండ్లు, జాతీయ రక్షణ సర్టిఫికేట్లు రక్షణ డిపాజిట్ సర్టిఫికేట్లు అమ్మకంవల్ల వరుసగా రు. 1,39,800 రు. 36,82,140 రు. 26,850 లు లభించాయి.

పశ్చిమ గోదావరి జిల్లాలో రక్షణ నిధికి నిన్నటివరకు రూ. 34,12,000 నగదు, 11వేల గ్రాముల బంగారం, 8 వేల గ్రాముల వెండి విరాళముగా వసూలయినది.

బోనస్ కమిషన్ నివేదిక

సెప్టెంబరువరకు ప్రభుత్వానికి సమర్పణ

ఇండోర్, మే 23

ఈ సంవత్సరము సెప్టెంబరులో బోనస్‌కమిషన్ ప్రభుత్వానికి తన నివేదికను అందించగలదు.

బోనస్ కమిషన్ సభ్యుడు వి. దండేకర్ ఈ విషయాన్ని తెలిపారు. వివిధ అంశాలపై సభ్యుల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నా ఏకగ్రీవ నిర్ణయాలకు రావడానికి గట్టి కృషి జరిగిందన్నారు. బోనస్ కమిషన్ నివేదిక ప్రభుత్వానికి అందచేయబడిన తర్వాత అది ప్రచురణకు విడుదల చేయబడుతుందని వీరన్నారు.

ఇండియాపై అయూబ్‌ఖాన్ కుళ్లు ప్రచారం

సామ్రాజ్య వాదమనస్తత్వంతో భారత నాయకత్వం వ్యవహరిస్తున్నదట

రావల్పిండి, మే 23

భారతదేశంయొక్క హిందూ నాయకత్వం రాజ్య విస్తరణ కాంక్ష కలదని గ్రుడ్డిగా సామ్రాజ్య వాద ధోరణిలో వ్యవహరిస్తున్నదని పాకిస్తాను అధ్యక్షులు అయూబ్‌ఖాన్ తన ద్వేషాన్ని వెలిగ్రక్కాడు.

ముగురు సభ్యుల బ్రిటిష్ లేబర్ పార్టి పార్లమెంటరీ ప్రతినిధివర్గంతో మాట్లాడుతూ వీరు భారతదేశ సామ్రాజ్యవు అసలు సరిహద్దులు ఇప్పటి సరిహద్దులకన్నా చాలా విశాలమైనవని భారత సంస్కృతి చిహ్నాలు కాన్పించే అన్ని దేశాల ఆఫ్‌ఘానిస్తాన్, ఇండోనీషియాలతోసహా అన్ని తమకు చెందాలని భారతనాయకత్వము కాంక్షిస్తున్నదని ఆరోపించారు.

పొరుగు రాజ్యమైన భారతదేశముతో పెక్కుసంవత్సరాలుగా స్నేహ సౌభ్రాతృత్వాలతో మెలగ ప్రయత్నించి పాకిస్తాన్ గడించిన అనుభవం ఇదని అయూబ్ అన్నారు. సామ్రాజ్యవాద మనస్తత్వము భారత నాయకత్వాన్ని అంధునిగా చేస్తున్నదని అందువల్లనే కాశ్మీర్ సమస్య అపరిష్కృతంగా ఉన్నదని చెప్పారు వీరు.

ఖమ్మంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం

అవసరచర్య తీసుకోవాలని పట్టణ కాంగ్రెస్ కమిటీ విజ్ఞప్తి

ఖమ్మం, మే 23

రాష్ట్ర కమ్యూనికేషన్సు భవనాల శాఖలమంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ యిటీవల యిక్కడకు రాగా ఆయనకు ఘనస్వాగత మివ్వబడినది. రాష్ట్రమంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్‌కు స్వాగత మివ్వవచ్చిన ప్రముఖులలో ఖమ్మం కలెక్టర్ శ్రీ అబ్దుల్లా సయీద్, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జె. వెంకటరావు, జిల్లాకాంగ్రెసు కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా ఆర్.డి.ఓ. శ్రీ రాజారెడ్డి ప్రభృతులు కలరు.

ఖమ్మం పట్టణ కాంగ్రెసు కమిటీ తరపున రాష్ట్ర కమ్యూనికేషన్‌ల మంత్రికి అందచేసిన మెమొరాండంలో రైలు మార్గము యీ పట్టణమును తూర్పు, పడమరలు విభజిస్తూపోయిన కారణాన పౌరుల రాకపోకల కెదురవుతున్న యిబ్బందులను తొలగించుటకై రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మించుటకు వెంటనే చర్యలను తీసుకోవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబడినది.

డోర్నకల్ నుంచిలింగాలకు.ఖమ్మం నుంచి ఇల్లెందుకు రోడ్లు నిర్మించుటకు రూ. 7 లక్షలు మంజూరు అయినట్లు తెలుస్తున్నది.

అశోక్‌కుమార్ ప్రభృతులకు సన్మానం

హైదరాబాదు, మే 23

ప్రముఖ హిందీ సినీనటుడు పద్మశ్రీ అశోక్‌కుమార్, ప్రముఖ సంగీత దర్శకుడు శ్రీ మదనమోహన్, నేపథ్య గాయకుడు శ్రీ శాంతిమధూర్, సుప్రసిద్ధ హిందీనటి కుమారి శశికళ తదితర సినీకళాకారులకు స్థానిక చలనచిత్ర అభిమానులు మొన్న సాయంత్రము రవీంద్రభారతిలో జరిగిన సభలో ఘన సన్మానం చేశారు. రాష్ట్ర ఫిలిం జర్నలిస్టుల సంఘం అవార్డుల ప్రదానోత్సవ సందర్భంగా మొన్న సాయంత్రము రవీంద్ర భారతిలో జరిగిన యీ సభకు రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు. ఫిలిం జర్నలిస్టుల సంఘం తరపున సంఘ అధ్యక్షులు శ్రీ లోహదె హిందీ సినీనటులకు సన్మాన పత్రి సమర్పించారు. శ్రీ అశోక్‌కుమార్ తదితర సినీకళాకారులు తమకు జరిపిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

బి. ఎస్సి ఫలితాలు

హైదరాబాదు, మే 23

1962 మార్చిలలో జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయ బి. యస్. సి (పార్టు- 1 2-) పరీక్షాఫలితాలు 1963 మే 25వ తేదీ శనివారం పత్రికలలో ప్రకటించబడినాయి.

ముఖ్యమంత్రితో భూపేశ్‌గుప్త భేటి

హైదరాబాద్, మే 22

రాజ్యసభలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ భూపేశ్‌గుప్త నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని కలిసి కమ్యూనిస్టు డిటెన్యూల విడుదలను గురించిఅర్థించారు.

రాష్ట్రంలో ఇంకా, 15 గురు కమ్యూనిస్టు డిటెన్యూలున్నారు. శ్రీ గుప్త చంచలగూడా జైలుకు కూడా వెళ్ళి నేడు కొందరు డిటెన్యూల్ని కలిశారు.

నెహ్రూ దర్శనమైంది గాని దైవదర్శనం కాలేదు

పాంబన్, మే 23

మంగళి దేవాలయంలోప్రవేశానికి నేడు హరిజనులకుడ్డ ప్రధాని శ్రీ నెహ్రూ సహాయాన్ని అర్థించారు. ప్రధాని వచ్చే సమయానికి దేవాలయం వెలుపల వారంతా నిలబడి ఉన్నారు. వారిలో ఒకరు ప్రధానివద్దకు వచ్చి "ప్రియ పంట్‌జీ! మిమ్ములను పుష్పహారాలంకృతులను చేయనీయండి" అని అడిగారు. శ్రీ నెహ్రూ వెంటనే వారి నుండి హారాన్ని వేయించుకున్నారు.; నమస్కరించారు. తరువాత తన మేడలో హారం తీసి ఒక హరిజనుని చేతుల్లో ఉన్న హరిజన జాబితికి వేశారు.

శ్రీ నెహ్రూ దేవాలయం వైపుకి రాగానే "మీదర్శనమైందిగాని దేవుని దర్శనం కాలేదు" అని హరిజనులనగా "అవును నిజమే" అని శ్రీ నెహ్రూ అంగీకరించారు.

హిందూస్థాన్ కేబుల్స్, సింద్రీ నంగల్ ఎరువుల ఫ్యాక్టరీల్లో లక్ష్యానికి మించిన ఉత్పత్తులు

న్యూఢిల్లీ, మే 22

కమ్యూనికేషన్ కేబుళ్ళ తయారీరంగంలో భారత ప్రభుత్వ సంస్థఅయిన హిందూస్థాన్ కేబుల్స్ లిమిటెడ్ కం పెనీ 1962-63వ సంవత్సరంలో లక్ష్యాన్ని మించినఉత్పత్తి సాధించింది. అలాగే సింద్రీ, నంగల్ ఎరువుల ఫాక్టరీలలో ఉత్పత్తి కూడా లక్ష్యాన్ని మించే ఉన్నది.

ఈసంవత్సరంలో 25615లోమీటర్ల డైకోర్ కేబుళ్లు హిందూస్థాన్ కేబుల్స్‌ఫ్యాక్టరీలో తయారైనాయి. ఈ ఉత్పత్తి ఈ సంవత్సరపు ఉత్పత్తి లక్ష్యంకంటే 321 కిలోమీటర్లు ఎక్కువ ఇవికాక ఈ సంవత్సరం ఉత్పత్తి లక్ష్యం 720 కి లోమీటర్లుకాగా 776 కిలోమీటర్లకో ఏక్షియల్ కేబుళ్లు తయారయ్యాయి. 1962-63లో డైకోర్ కేబుళ్ల ఉత్పత్తి 1961-62 సంవత్సరం ఉత్పత్తికంటే 47 శాతం పెరిగింది. ఏక్షియల్ కేబుళ్ల తయారీ 8రెట్లు పెరిగింది. 1962-63లో మొత్తం రూ. 3.30 కోటు విలువచేసే డైకోరు కేబుళ్లు రూ.3.04 కోట్లు విలువచేసే కోఏక్షియల్ కేబుళ్లు తయారయ్యాయి.

ఎరువులఫ్యాక్టరీఉత్పత్తిలక్ష్యాలు

1963-64 సంవత్సరంలో సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీలో 330,000టన్నుల అమోనియాసల్ఫేటు,60,000టన్నులు డబుల్ సూపర్ ఫాస్ఫేట్ (ద్విధాతుకలవణం) 21,000 టన్నులు యూరియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు యిక్కడతెలుస్తున్నది.నంగల్ ఎరువులరీలో 370,000 టన్నులు కాల్షియం అమోనియా నైట్రేట్‌ను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

భారతదేశపు ఎరువుల ఫ్యాక్టరీల సరసనే నడపబడుతున్న ఈ రెండు ఫ్యాక్టరీలలోను 1962-63లో లక్ష్యాలకుమించి ఉత్పత్తిజరిగింది, అంతకుముందటి సంవత్సరంతో పోలిస్తే అమోనియా సల్ఫేటు18.8శాతం డబుల్ సూపర్ 12.3 శాతం యూరియా 37.3 శాతం అధికముగా ఉత్పత్తి చేయబడినాయి నంగల్ ఎరువుల ఫ్యాక్టరీలో 1962-63లో 284 322 టన్నులు కాల్షియం అమోనియా నైట్రేటు ఉత్పత్తి చేయబడి ది. 230వేల టన్నులు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

వివాహములకు కోరితే సరుకులు
నీలకంఠం నర్సిములు
బట్టల దుకాణం
ESTD. 1914
సుల్తాన్ బజారు, హైదరాబాద్. ఆ.ప్ర. ఫోన్: 4907

తగ్గింపు రేట్లు
27 వ తేదీ సోమవారంనుండి 30 వ తేదీవరకు
రోజూ మధ్యాహ్నం 2-30 కు ప్రత్యేక మ్యాట్నీ
'పల్లెటూరిపిల్ల' తెలుగు
తా: ఎ. నాగేశ్వరరావు, ఎస్. టి. రామారావు, శివరావు, అంజలి.
నటరాజ్ - సికింద్రాబాద్

నేడే చూడండి
ఆత్మ బంధువు
తా॥ రామారావు, సావిత్రి, రేలంగి, సూర్యకాంతం
జగత్ టాకీస్
హైదరాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30

నేడే మా॥ 2-45 నం.
విడుదల
రక్తసంబంధం
తా: రామారావు, సావిత్రి, కాంతారావు, దేవిక, రేలంగి.
నూర్ మహల్
(అంబర్‌పేట, హైదరాబాద్)
ఆటలు: 2-45, 6-30, 9-30

జపాన్‌చే భారతదేశానికి మరో ఋణం

దుర్గాపూర్ ప్రత్యేక ఉక్కు అలాయి ఫ్యాక్టరీ కొరకు

న్యూఢిల్లీ, మే 23

మూడవ పంచవర్ష ప్రణాళికమొదటిరెండుసంవత్సరాలకై 5.4 బిలియన్ యన్‌ల (రు.7.14 కోట్ల ఋణాన్ని)యిచ్చే ఒప్పందంపై జపాన్ భారత ప్రభుత్వాలు నేడు సంతకాలు చేసుకున్నాయి. ఈ ఒప్పందం టోకియోలో జరిగింది.

గత సంవత్సరం వాషింగ్‌టన్‌లో భారత సహాయక దేశాలు సమావేశమయినప్పుడు జపాన్ ఈ ఋణాన్ని ప్రకటించింది. భారతదేశం జపాన్ నుండి కొనుక్కునే యంత్ర సామగ్రికయి జపాన్ ఎగుమతిదిగుమతి బ్యాంకు ఇచ్చిన 28.8 బిలియన్ యన్ల ఋణంకాక ఇప్పుడు జపాన్ ఇస్తున్న ఋణం అదనము.

ఈ ఋణాన్ని 15 ఏండ్లలోగా చెల్లించాలి. దీనిలో అయిదు సంవత్సరాల గ్రేస్ కాలం ఉన్నది. దుర్గాపూర్ ప్రత్యేక ఉక్కు మరియు అలాయ్ ప్రాజెక్టుకొరకు ఈ ఋణం వినియోగించుకొనబడుతుంది. ఇప్పటివరకు జపాన్ భారతదేశానికి ఇచ్చిన సహాయం రు. 102.37 కోట్లు (77.4 బిలియన్ యన్‌లు).

ప్రకృతి వైద్య శిక్షణ శిబిరం

అమీర్‌పేటలో ప్రారంభం

హైదరాబాద్, మే 23

అమీర్‌పేటలో ప్రకృతి వైద్యశాలలో యేర్పాటు చేయబడ్డ 7వ శిక్షణ శిబిరమునకు సెంట్రల్ స్టోర్సు, కొనుగోలుశాఖ డైరెక్టరు శ్రీ పి. ఎల్. శివరాం గత ఆదివారంనాడు ప్రారంభోత్సవము చేశారు. శిబిరం ఆర్గనైజరు డా॥ బి. వెంకట్రావు సభికులకు స్వాగతము చెప్పి శిబిరం లక్ష్యాలను వివరించారు. ప్రకృతి వైద్యచికిత్సలో తగినంత పరిచయం కల్పించుటకై ఈ శిబిరాలు నిర్దేశించబడ్డాయని శిక్షణ కాలములో ప్రకృతి వైద్య విద్యార్థులకు వివిధ రకాల వ్యాధి నిర్ధారణకి అవసరమయ్యే (ప్రకృతి) చికిత్సా పద్ధతులను గురించి బోధించబడతాయని చెప్పారాయన. శ్రీమతి సరస్వతీరావు శిబిరం ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు.

వర్షం, పెనుగాడ్పుల వల్ల 8 మంది మృతి

నూరుమందికి గాయాలుగూడా

టోకియో, మే 23

వడగండ్లు తీవ్రమైన గాడ్పులతో వర్షం కురవడంవల్ల టోకియో సమీపంలోగల నియాటానాగుమ్మ ప్రాంతాలలో 8మంది చనిపోయారు, వందమంది గాయపడినారు.

ఈ వడగండ్ల వర్షంవల్ల చాలా ఇండ్లు కూలిపోయాయి: పంటలు నాశనమైనవి.

తూర్పు పాకిస్తాన్‌లో క్షామ పరిస్థితులు

ఢాకా, మే 23

తూర్పు పాకిస్తాన్‌లోని పెక్కు జిల్లాలలో క్షామ పరిస్థితులు ఏర్పడుతున్నటుల వార్తలు వస్తున్నవి. ఈ రాష్ట్రములో అహారపరిస్థితి దినదినం తీవ్రరూపం దాల్చుతున్నందుకు పాకిస్తాన్ ముస్లింలీగ్ వర్కింగ్‌కమిటి ఆందోళనను వ్యక్తంచేసింది.

ఆహార ధాన్యాల ధరలు తీవ్రంగా పెరగకుండా తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వాన్ని ఈ కమిటీ కోరింది.

ప్రభుత్వ ప్రతినిధి తూర్పు పాకిస్తాన్‌లో కాటక పరిస్థితులపై వ్యాఖ్యానిస్తూ ఎట్టిపరిస్థితులనయినా ఎదుర్కొనడానికి తగినన్ని ఆహార ధాన్యాలు నిల్వలు ఉన్నాయని అందోళన పడవలసిన అవసరం లేదని తెలిపారు.

రాజ్‌కోట్ ఉపఎన్నిక

పోటీనుండి ఒక అభ్యర్థి ఉపసంహరణ

రాజ్‌కోట్, మే 23

రాజ్‌కోట్ నియోజకవర్గం నుండి లోకసభకు జరిగే ఉపఎన్నికలో పోటీ చేస్తున్న ఇండిపెండెంటు అభ్యర్థి శాలోడి రంగంనుండి ఉపసంహరించుకున్నటుల ప్రకటించడంతో ఇప్పుడు స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి మీనూమాసాని రాజ్‌కోట్ యొక్క ప్రఖ్యాత కాంగ్రెసు కార్యకర్త జెఠాలాల్ పోటీ పోటీలో ఉన్నారు.

ఇండియాకు యు. ఎస్. సైనిక సహాయం

వాషింగ్టన్, మే 23

భారతదేశానికి యునైటెడ్ స్టేట్సు మరికొంత సైనిక సహాయాన్ని ఇవ్వగలదని ఈ సంవత్సరంగా కామన్వెల్తు దేశాలతో సంప్రదింపుల కొనసాగింపు గలదని ప్రెసిడెంట్ కెన్నెడీ నిన్న పత్రికా ప్రతినిధులకు తెలిపాయి.

భువనగిరి - మోతుకూరు ప్రయివేటు బస్ సర్వీసు ప్రమాదం

ముగ్గురు వ్యక్తుల దుర్మరణం

[గోలకొండ పత్రిక విలేఖరి]

భువనగిరి, మే 23

భువనగిరి మోతుకూరు ప్రయివేట్ బస్ సర్వీస్ కాయగిరి ప్రాంతములో ఘోర ప్రమాదానికి గురై ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు తెలుస్తున్నది.

బస్ మందరి చక్రం విరిగిపోయి ప్రమాదం జరుగనున్నదని గమనించి ఒక కానిస్టేబుల్ మరియు చౌటుప్పల్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి బస్ నుంచి క్రిందికి దూకినారు. వారిద్దరికి మరుక్షణంలోనే బస్ వారిపై పడగా అక్కడనే అక్కడక్కడే మరణించినట్లు [illegible] మైన గాయాలు తగిలిన ఒక వ్యక్తి తరువాత ఆస్పత్రిలో మరణించినాడు.

ఫ్రాంక్ ఫర్టుకు శ్రీ షా చేరిక

ఫ్రాంక్ ఫర్టు (పశ్చిమ జర్మనీ), మే 28

భారత ప్రభుత్వ విదేశవాణిజ్య శాఖమంత్రి శ్రీ మనూభాయి షా అయిదురోజులు పశ్చిమజర్మనీలో పర్యటించడానికి నిన్న విమానంలో బోన్ నుండి యిక్కడికి వచ్చారు.

ఆయన ఇక్కడి భారత కార్యాలయాన్ని సందర్శించారు.

ఇక్కడినుంచి శ్రీ మనూభాయి షా బాన్ నగరం వెళ్ళి అక్కడ పశ్చిమజర్మనీ ఆర్థిక మంత్రులు డ్రెస్ ఎలార్డు ఆర్థిక సమన్వయ మంత్రి వాల్టర్ హాల్ స్టీన్ కలుస్తారు. అక్కడనుండి ఆదివారము బ్రస్సెల్స్ వెళ్తారు.

విదేశాలలో ఇండియా వాణిజ్యం

1963 ఏప్రిల్ నెల వివరాలు

కలకత్తా, మే 23

కలకత్తాలోని వాణిజ్య సమాచార గణాంక శాఖలో నేటి వరకు అందిన సమాచారాన్నిబట్టి 1963 ఏప్రిల్ మాసంలో వ్యాపారపు సరుకుల విషయంలో ప్రయివేటు, ప్రభుత్వ అకౌంట్ల పై విదేశాలతో భారత దేశపు వాణిజ్యం విమాన, సముద్ర, భూమార్గాలు మూడింటిలోనూ కలిపి ఈ క్రింది విధంగా ఉన్నదని తెలుస్తున్నది.

ఎగుమతులు—రూ 58.53 లక్షలు. తిరిగి జరిగిన ఎగుమతులు రూ 48 లక్షలు. ఎగుమతులు- రూ 8433 లక్షలు. వ్యాపారశేషం—రూ 2540 లక్షలు.

టిబెట్టు, భూటాన్, సిక్కింలతో జరిగిన వ్యాపారం, అక్కడి నుండి మిగతా అమెరికా దీవులతో జరిగిన వ్యాపారాలకు సంబంధించిన లెక్కలు పై మొత్తాలలో చేర్పబడలేదు. గోవా, డామన్ డియ్యూలు, అండమాన్, నికోబార్ దీవుల వ్యాపారపు లెక్కలను మొట్టమొదటి సారిగా పై మొత్తాలలో చేర్చడం జరిగింది, ఇవి నేటి [illegible] విమానాల ద్వారా జరిగిన వాణిజ్యం తాలూకు లెక్కలు మాత్రమే పై మొత్తాలలో చేర్చడం జరగింది. ధృవీకరణ సమితి ముక్తపక్షమన్న శాఖకు తలయొగ్గి ఒక ప్రయివేటు వ్యాపార సరుకుల విలువలను, ఇతర సర్దుబాట్లు జరగనవి ఉంటే ప్రభుత్వ స్టోర్సులలోనివి ఉన్న సరుకుల విలువలను కూడా పై మొత్తాలలో చేర్చలేదు.

ఈ విషయాలు వాణిజ్య సమాచార గణాంక శాఖ వారు ఒక పత్రికా ప్రకటనలో పల్లడి చేసింది.

పశ్చిమం వైపునుండి ఎవరెస్టు శిఖర అధిరోహణ

ఖాట్మండు, మే 23

ఎవరెస్టు శిఖరాన్ని యు. ఎస్. పర్వతారోహకబృందం నిన్నటికి వైపునుండి ఎక్కినది. ఈ వైపునుండి శిఖరాన్ని ఎక్కడం గమనార్హమైన విశేషంగా భావింపబడుతున్నది.

ఈ నెల మొదటి తేదీన యు. ఎస్. పర్వతారోహక బృందం సభ్యులు ఇద్దరు శిఖరాన్ని చేరుకున్నారు. ఈ నెల 8న మరి ఇద్దరు శిఖరాన్ని ఎక్కారు.

లోకవృతి సం॥ శ్రీక్రోధి సం॥ పాడ్యమి
ఉ 6-8 విదియరా 2-59
రో హిణి ఉ 10-8
మ వ 8-14 మొ: 4-41 వరకు
శ్రీశాలివాహన శకము: 8-8-1886
24-5-1963 శుక్రవారము

"విరు రోలుఁడగు జీవుఁడు దనుఁ బరముం
గాఁగ జూచెఁ బ్రీతినవ్వం
బున వెలుఁగునవి నిరామయ మనంత మగు
పదము సూపె యరుల విధికా."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

24 మే 1963

శుక్రవారము

శ్రీ జవహర్లాల్ ఉద్ఘాటన

—(౨)—

పోర్చుగీసు సామ్రాజ్య వాదుల బానిస బంధనాల నుండి విముక్తిపొందిన తరువాత ప్రప్రథమముగా భారతప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ గోవా పర్యటన జరుపుచున్నారు. భారతభాగ్యవిధాత, సకలప్రజల హృదయాధినేత, నూతన భారత నిర్మాత శ్రీ జవహర్లాల్ పవిత్ర దర్శనము కొరకు గోవాప్రజలు రెండు సంవత్సరాల నుండి తహతహలాడుచున్నారు; యీనాడు గోవా ప్రజలకోరిక నెరవేరినది. చారిత్రాత్మకమైన భారత స్వాతంత్ర్య సమరమును, స్వతంత్ర భారతదేశపు సమున్నత భవిష్యత్తును శ్రీ నెహ్రూ మూర్తిలో గోవా ప్రజలు దర్శించ గలిగినారని చెప్పవచ్చును. గోవా రాజధాని నగరము పాంజిమ్‌లో జరిగిన ఒక బహిరంగ సభయందు ప్రసంగించుచు భారత ప్రధాని ప్రపంచ మంతయును శ్రద్ధతో పరికించగల అతి ముఖ్యమైన ప్రకటనను కావించినారు. ఈ ప్రకటన, యీ ఉద్ఘాటన కాశ్మీరుకు సంబంధించినది. అందుచేత శ్రీ నెహ్రూ చేసిన యీ ఉద్ఘాటనకు అంతర్జాతీయ ప్రాముఖ్యం కలదని చెప్పవలసి వచ్చుచున్నది.

ఆరు నెలలనుండి భారత-పాకిస్తాన్ దేశాలకు మధ్య జరుగుచున్న సంప్రదింపులను పాకిస్తాన్ ఉద్దేశ్యపూర్వకముగా భగ్నముచేసినది. శాంతిప్రియరాజ్యాల ప్రోత్సాహముతో ప్రారంభమైన యీ సంప్రదింపుల వలన ఒక విషయము స్పష్టమైనది; ఇచ్చి, పుచ్చుకొను సమరస పద్ధతిలో కాశ్మీరు సమస్యను శాశ్వతముగా పరిష్కరించుకొనవలెనను తలంపు పాకిస్తానుకు యెంత మాత్రమును లేదు. చైనా దురాక్రమణకు భయపడి ఒలాంటిమైపోయి యుక్త రెండుక్కులేక భారత దేశము తనతో బేరసారాలకు లొంగిపోయినదను తప్పుభావము పాకిస్తాన్‌కు బలముగానున్నది. ఇట్టి తప్పు అంచనాతో భారత దేశమును భయపెట్టి బెదరించి కాశ్మీరును కబళించవచ్చునని పాకిస్తాన్ అభిప్రాయపడుచున్నది. గడచిన ఆరునెలలలో పాకిస్తాన్ ఘోరణవలన యీ విషయము స్పష్టముగా వెల్లడియైనది. ఈ విషయాలన్నింటిని దృష్టియందుంచుకొని యే భారత దేశము దేదరింపులకు, బూకరింపులకు లొంగబోదని, ప్రపంచములోని యేశక్తి గూడ భారత దేశమును లొంగదీయలేదని ప్రధాని శ్రీ నెహ్రూ పాంజిమ్ బహిరంగ సభలో ఉద్ఘాటించినారు. ఈ ఉద్ఘాటన ధ్వని తరంగాలు పాకిస్తాన్ చైనాని యంతయు గుండెల యందు కంపమును పుట్టించగలవని నిశ్చయముగా చెప్పవచ్చును.

తనతో సంప్రదింపులను సిద్ధమయి కాశ్మీర్ నివాసులకు సమ్మతమైన విషయము భారతదేశముగుర్తించినదని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి సంతృప్తిపడినాడు. ఇది కేవలము అల్పసంతోషము కాని యీ వాదనలో యెంత మాత్రమును పసలేదు. కాశ్మీర్ భారతాంతర్భాగమను సత్యములో గాని, పాకిస్తాన్ కాశ్మీరులో దురాక్రమణ జరిపినదను వాస్తవములోగాని సంప్రదింపులు జరిపినంత మాత్రమున మార్పు రానవసరము లేదు. అందుచేతనే పాంజిమ్ బహిరంగ సభలో మాటాడుచు శ్రీ నెహ్రూ పాకిస్తాన్ దురాక్రమణ జరిపినదనియు, అయినా భారతదేశము పాకిస్తాన్‌తో స్నేహము చేయడానికి తయారైనదనియు స్పష్టీకరించినారు. భారతదేశము ప్రతిపాదించిన నిర్యుద్ధ ఒడంబడికను పాకిస్తాన్ తిరస్కరించినది. పాకిస్తాన్ తిరస్కరించినా భారతదేశము తనంతటతాను యుద్ధానికి తలబడదని భారత ప్రధాని విశదీకరించినారు. శ్రీ నెహ్రూ ఉద్ఘాటనను విన్నతరువాత నైనా పాకిస్తాన్ పాలకులు "బెదరింపు తత్వాన్ని" విడనాడిన బాగుండగలదు.

వనస్పతి ధరపై కంట్రోలు

ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, మే 23

ముడి శాఖాతైలాలపై ఎక్సయిజు సుంకాన్ని తొలగించి వనస్పతి పై సుంకాన్ని హెచ్చించాలని 1963-64 బడ్జెటు ప్రతిపాదనలలో వుంది. వనస్పతిపైన అదనముగా 20 శాతము టన్నుకు రూ. 64 చొప్పున సర్చార్జీ విధించబడింది. అధికముగా విధించబడిన పన్నుకుమించి వ్యాపారస్తులు వనస్పతికి అదనముగా ధరను తీసుకోకుండా వుండటానికి 1-9-1963న జారీ చేయబడిన 1963 సంవత్సరపు ప్రధాన వస్తువుల (ధరల కంట్రోలు) ఉత్తరువుక్రింద దానికి గరిష్టధర నిర్ణయించ బడింది. ముడిశాఖ తైలాల ధర, రద్దుచేయబడిన పన్నుకు తగినట్లు తగ్గుతుందన్న భావంతో వనస్పతి ఈ ధర నిర్ణయమైంది. అయితే ఈ తైలాల ధరలు తగ్గకపోగా కిందటి కొన్ని నెలలలోను అది పెరిగింది. ఈ పెరుగుదలను 1-2-1963 నాటి ధరలతో సరిచేయటానికి కష్టమైంది. ఇందు మూలాన ఈ వనస్పతి పరిశ్రమకు నష్టం కలుగుతున్నదని పరిశ్రమలవారు చెప్పుతున్నారు.

ఈ విషయాలన్నిటిని దృష్టియందుంచుకొని ప్రభుత్వం పరిస్థితిని సమీక్షించింది. పరిశ్రమవారికయ్యే ఖర్చులు అవి విపరీతంగా పరిశీలించి గరిష్ఠధరనిర్ణయించటం కష్టం. అయితే వనస్పతి ధర పెరగకుండా చూడవలసిన అవసరముది పరిశ్రమ యజమానులు తమంతతామే ధరలను స్థిరంగా వుంచుతామని హామీ యిచ్చిన దువల్ల ధరపరలను వారే నిర్ణయించుకోటానికి వీలుగా ప్రభుత్వం తమ పూర్వ ఉత్తర్వును ఉపసంహరించుకుంది. పరిశ్రమల వారు నిలకడగా వుండేలాగా చూస్తామన్న ధరల వివరాలు విడిగా ప్రకటించబడుతాయి:

ప్రతి పక్ష రోజులకు ఒకసారిచొప్పున ప్రభుత్వం పరిస్థితిని గమనిస్తుంది. ఏవయినా చిక్కులు వచ్చినట్లయితే ప్రభుత్వం తగుచర్యలు తీసుకోటానికి సిద్ధంగా వుంటుంది.

తంతి తీగె దొంగకు 5 వారాల శిక్ష

తాడేపల్లిగూడెం, మే 23

గణపవరం పోలీసు స్టేషన్ అధీన ప్రాంతానికి చెందిన ఒక చౌట నుంచి తంతి రాగితీగెను అపహరించాడన్న ఆరోపణపై పాలూరి అప్పలస్వామి అనేవానికి స్థానిక మెజిస్ట్రేటు అయిదు వారాలు కఠినశిక్ష విధించారు.

ఇండియా- అమెరికాల మధ్య సరుకు రవాణా

జూన్ 8వ తేదీనుంచి భారతనౌకలో ప్రారంభం

న్యూఢిల్లీ, మే 23

ఇండియా, అమెరికాలమధ్య నూటిగా సరుకులను రవాణాచేసే నౌకాసర్వీసును, భారత షిప్పింగ్ కార్పొరేషను వచ్చే నెల నుంచి ప్రారంభించనున్నదని న్యూయార్కులోని భారత కాన్సులు జనరలు, శ్రీ ఎస్. కె. రాయ్ మొన్న యిక్కడ యీ సర్వీసు ప్రారంభోత్సవ సందర్భముగా జరిగిన విందు సమావేశంలో ప్రసంగిస్తూ ప్రకటించారు. భారత దేశంలో నిర్మింపబడిన నౌకఇండియా అమెరికాలమధ్య నడవడం యిదే ప్రథమం. ఈ సర్వీసు నెలకొకసారి వుంటుంది.

ఈ సర్వీసు ప్రారంభమవనున్నందుకు హర్షాన్ని వ్యక్తపరుస్తూ. యిందువల్ల ఇండియా, అమెరికాలమధ్య సాన్నిహిత్యం పెంపొందగలదని ఆశిస్తున్నానన్నారు శ్రీ రాయ్. భారత షిప్పింగ్ కార్పొరేషన్ అమెరికాలో తమ ఏజెంట్లుగా నార్టన్, రిల్లీ అండ్ కంపెనీని నియమించింది. ఈసర్వీసులో కొలిని నౌక "విశ్వమాయ" వచ్చేనెల 8వ తేదీన భారత తీరంను విడి అమెరికాకు బయలుదేరుతుంది. అమెరికాలోని నౌకా వ్యాపారులూ, దిగుమతి వ్యాపారులూ యీ సర్వీసుకు చేయూత నివ్వడం హర్షదాయకంగా వుందని యీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు, శ్రీ సి. పి. శ్రీ వాత్సవ ఆ సమావేశంలో చెప్పారు.

న్యూయార్కులోని ప్రముఖ నౌకా వ్యాపార సంస్థల ప్రతినిధులు యీ సమావేశానికి హాజరయ్యారు.

విత్తనాల నాణ్యత అమలునకు శాసనం

కేంద్ర వ్యవసాయ మంత్రి వెల్లడి

దోహద్, (గుజరాత్), మే 23

దేశమంతటా విత్తనాల విషయములో నాణ్యమైన స్థాయిని అమలు పరచడానికి త్వరలో ఒక శాసనం తేవాలని ప్రభుత్వం తలపోస్తున్నట్లు మొన్న కేంద్ర వ్యవసాయమంత్రి డా॥ రామసుభాగ్‌సింగ్ వెల్లడించారు.

విత్తనాల నాణ్యతను పరీక్షించే లేబరేటరీలు ఏర్పాటవుతున్నాయనీ 1964 అంతానికి ప్రతి రాష్ట్రానికీ అటువంటి లేబరేటరీ ఒకటైనా ఉండటం దని ఆయన తెలిపారు.

అఖిలభారత హైబ్రిడ్ మక్కజొన్న ఉత్పత్తిదారుల సమావేశాన్ని మొన్న డా॥ రా సుభాగ్‌సింగ్ ప్రారంభిస్తూ పై అంశాలు వివరించారు.

ఎం.ఆర్. మాసానికి కృపలానీ ప్రచారం

రాజకోట్ నియోజకవర్గంలో 26న పోలింగ్

న్యూఢిల్లీ, మే 23

రాజకోట్ నియోజకవర్గము నుండి లోకసభకు జరిగే ఉపఎన్నికలో ఈనెల 26న పోలింగు జరుగనున్నది. ఈ ఉపఎన్నికలో పోటీ చేస్తున్న స్వతంత్ర పార్టీ నాయకుడు ఎం. ఆర్. మాసానికి అనుకూలం ప్రచారం చేయడానికి ఆచార్య జె. బి. కృపలానీ నిన్న మధ్యాహ్నం రాజకోట్‌కు వెళ్లారు.

ఢిల్లీలోని వివిధ పక్షాల నాయకులు నిన్న సమావేశమై కృపలానీ ఈనెల 26న ఢిల్లీకి తిరిగివచ్చినప్పుడు సన్మానము జరుపడానికి ఆలోచించారు. ఢిల్లీ పి.ఎస్.పి. చైర్‌మెన్ బ్రిజ్ మోహన్ తూఫాన్ జనసంఘ ఢిల్లీ శాఖ అధ్యక్షులు బాల్‌రాజ్‌మధోక్ ఎస్. ఎస్. దత్తా, కన్వర్‌లాల్ గుప్తా కృపలానీకి సన్మానం జరుపడానికయి సమావేశమైనవారిలో కలరు.

మాండలి నదిపై నిర్మింపబడే బ్రిడ్జి

ప్రధాని నెహ్రూచే శంకుస్థాపన

పాంజిం, మే 23

పాంజిం తదితర ప్రాంతాలతో గోవా ఉత్తర భాగాల కలిపేందుకు మాండలినదిపై రు. ఒక కోటితో నిర్మింపబడనున్న బ్రిడ్జికి ప్రధాని నెహ్రూగారు నేడు శంకుస్థాపన చేశారు.

ప్రధాని నెహ్రూ ఈ సందర్భంగా మాట్లాడుతూ గోవాప్రజలకు ప్రయోజనకరమగు ఈ బ్రిడ్జి నిర్మాణంతో తాము సంబంధాన్ని కలిగించుకొంటుండటం సంతోషప్రదంగా ఉన్నది. భారత దేశంలోని పెద్దదగు బ్రహ్మపుత్రానదిమీద గూడా ఒకవంతెన నిర్మింపబడుతున్నదని ప్రధాని నెహ్రూ తెలిపారు. దేశాభివృద్ధికి రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం అవసరమన్నారు. గోవాలో నిర్మింపబడనున్న ఈ బ్రిడ్జివల్ల ఇక్కడ ప్రజలకు సౌకర్యాలు హెచ్చగలవని వివరించారు.

శ్రీ యం. లోకనాథన్ ఉద్యోగ బదిలీ

ప్రస్తుతానికి వాయిదా వేయాలని కార్పొరేషన్ స్థాయీసంఘం విజ్ఞప్తి

హైదరాబాదు, మే 28

నగర మున్సిపల్ కమిషనర్‌గా వ్యవహరిస్తున్న శ్రీ ఎం. లోకనాథన్‌ను మార్చరాదని కార్పొరేషన్ స్థాయీ సంఘం ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేసింది. కనీసం మరికొంత కాలంపాటైనా ఆయనను కమిషనర్ పదవిలో పుంచవలసిందిగా కోరేనిమిత్తం ముఖ్యమంత్రి వద్దకు, స్థానిక స్వపరిపాలన శాఖమంత్రి వద్దకు ఒక రాయబారవర్గాన్ని పంపుటకు స్థాయీసంఘం నిశ్చయించింది.

అందోలు గ్రామములో దొంగతనం

2 వేల విలువగల వస్తువుల అపహరణ

[గోలకొండపత్రిక విలేఖరి]

తోగిపేట, మే 23

అందోలు గ్రామములో యీనెల 17-18 రాత్రిమధ్య గడ్డమీదిలక్ష్మయ్య అనునాతని ఇంటిలో దొంగలుపడి సుమారు 10తులముల బంగారము వస్తువులు 2 వేల ఆస్తిని దొంగలుఅపహరించుకుపోయినారు. ఆ యింటిలో మంది వుండగా యింటి వెనుకనుంచి కన్నము కొట్టి పై వస్తువులు అపహరించుకుపోయినారు తోగిపేట పోలీసు పంచనామచేసినారు. యింతకుపూర్వంగూడ యిదే గ్రామములో పెద్ద దొంగతనం జరిగినది. తోగిపేట పరిసర గ్రామాలలోగూడ అనేక దొంగతనాలు జరిగినవి. రాత్రి దొంగతనాలేగాకుండా, పగలు దొంగతనాలుగూడ జరిగినవి. యిట్టి దొంగతనాలు యింత విపరీతముగా జరుగుటకు పోలీసు అసమర్థత, అశ్రద్ధే కారణమని ప్రజలు భావిస్తున్నారు.

పెకింగ్ మౌనానికి ఆంతర్యం

ఇండోనీషియాలో కమ్యూనిస్టు వ్యతిరేక ప్రదర్శనలు

ఆగ్నేయాసియాలో అంతు పట్టకుండా ఉన్న మరో నూతన పరిణామం ఇండోనీషియాలో చైనీయులకి వ్యతిరేకంగా జరుగుతున్న అల్లర్లు. చైనాపట్ల సుహృద్భావంతో వ్యవహరించే ఇండోనీషియాలోనే ఈ అల్లరులు జరగడం మరీ వింత. ఈ దారుణ కృత్యాలకి కారకులెవరు? ఆగ్నేయాసియాలో శాంతిభద్రతలకీ, ఈ సంక్షోభానికి సంబంధం ఏమిటి? చైనాప్రజా రిపబ్లికు అధ్యక్షులు శ్రీ లూషావ్ చీ, ఇండోనీషియా సందర్శనానికి ఇప్పుడీ అల్లర్లకీ ఏమైనా నిగూఢసంబంధము ఉందా? ఇటువంటి ప్రశ్న పరంపరలే పొడసూపి ఈనాడు ఆందోళన వరుస్తున్నాయి, ఆగ్నేయాసియా ప్రజానీకాన్ని. ఐతే ఈప్రశ్నలకి జవాబులు కనుక్కోవడం ఏమంత సులువయిన పనికాదు. దీనివెనుక చైనా కమ్యూనిస్టు అధినేతల కుటిల నీతి త్రాడు ఇమిడిఉన్నట్లు తోస్తుంది. ఇండోనీషియాలో ఈనాడు జరుగుతున్నది కేవలము రెండువర్గాల ప్రజలు తమ వాదాలు ఎటూతెగక పోట్లాటకి దిగి కత్తులూ కర్రలూ ప్రయోగించుకునో పోడాబుద్లు, విసురుకునో బలాబలాలు తేల్చుకోవడం వంటిది కాదు. ఒకరు మరొకవర్గంవారిపైన కత్తికట్టి ఒక క్రమమైనపద్ధతిలో వారిని సర్వనాశనము చేయడానికి పూనుకున్న ఉద్యమము అది. మరోవిశేషం. ఈ కొట్లాటలలో ప్రత్యర్థులు ప్రతీకారానికి పూనుకోకపోవడం. వీటితంతు అంతా చూస్తుంటే 1952వ సంవత్సరం జనవరి ఒకటో తేదిన కైరోలో జరిగిన సంక్షోభం జ్ఞప్తికి తస్తున్నది. అరోజున 12గంటలలోపల ఆ మహానగరం అంతా పాడుపడింది.

జావా ద్వీపంలోని బాండుంగు లేగూ, సుమేడాంగ్, బొగోర్ నగరాలలోనూ, మిగతా పట్టణాలలోనూ కైరో అల్లర్లవంటివే ఈనాడు పునరావృతం అయ్యాయి. అధికారులు ప్రకటించిన లెక్కలను బట్టి క్రిందటి 15 రోజుల్లోనూ పదువందల దుకాణాల రోపిడి జరిగింది. 800 వాహనాలు ధ్వంసం అయ్యాయి. రౌడీమూకల చేతుల్లో ఇండోనీషియాలో చైనా వ్యతిరేక ఉద్యమబృందాల వల్ల ఎంతనష్టం కలిగినది ఈ లెక్కల వల్ల కొంత అవగాహన అవుతుంది.

ఇండోనీషియాప్రభుత్వం ఈ అల్లర్లు జరిగినందుకు తమ విచారం వ్యక్తపరిచింది. ఏమైనా అల్లర్లు మాత్రము అణగలేదు. నిరాఘాటంగా సాగిపోతూనే ఉన్నాయి. వీటిని నివారించడము ఎలాసాధ్యమవుతుంది. అక్షలారి ప్రజలు వచ్చిపడుతుంటే అని - ఒక ఇండోనీషియా అధికారి తన అశక్తతను వ్యక్తపరిచాడట.

ఐతే ఈ హింసాకాండకీ విధ్వంసక కృత్యాలకీ మూలకారకులు ఎవరు? "విప్లవ విరుద్ధ శక్తులే"- అంటారు ఇండోనీషియా అధ్యక్షులు డాక్టరు సుకర్నో. కాని ఈ విప్లవ విరుద్ధ శక్తులు చైనావారైననే ఎందుకు కత్తికట్టాలి అన్న ప్రశ్న అలాగే ఉండిపోయింది. ఈ వ్యవహారంలోని విచిత్రము ఎక్కడ అంటే- పెకింగ్ ప్రభువులు ఈ అల్లర్లను గురించి అతగా వ్యాఖ్యానించక పోవడం ఈ అల్లరి మూకలు సామ్రాజ్యవాదుల తొత్తులని పెకింగు రేడియో విమర్శించింది. పెకింగువారు ఈ వ్యవహారం పట్టించుకోని ధోరణిని చూస్తే ఇండోనీషియా కమ్యూనిస్టులే ఈ అల్లర్లకి కారకులై ఉండవచ్చునేమోనని అనిపించక మానదు.

విప్లవం లేవదీయడానికి ఇది వారు వేసే ఎత్తే మోననికూడా అనిపిస్తుంది. ఇండోనీషియా ప్రజలనీ ఈ ప్రాంతంలోని వారి మిత్రదేశాలవారినీ ఆందోళన పరిచే సందేహాలే ఇవి. పెకింగువారి వైఖరినిబట్టి చూస్తే అక్కడ ఈ విధంగా అసంతృప్తి చెలరేగడము తమకు ప్రయోజనకరమని వారు భావించుకుంటున్నట్లే స్పష్టమౌతుంది. ఈ కల్లోలాలు సాకుగా తీసుకొని వారు తమకు ఇష్టము వచ్చినప్పుడు ఆ దేశ వ్యవహారాలలో జోక్యము చేసుకునేందుకు పూనుకోవచ్చు చైనా కమ్యూనిస్టు. ప్రభువుల మోసానికి దగాకు ఇండోనీషియాలోని అల్లరే చక్కని దృష్టాంతం. తమ ఆశయ సాధనకి స్వదేశీయులే ఎందరు హతమారిపోయినా ఎందరి ఆస్తులు సర్వనాశనం అయినా చైనావారికి లెక్కలేదు. సామ్రాజ్య విస్తరణే వారి లక్ష్యం. ఆగ్నేయాసియాలో కమ్యూనిస్టుల వల్ల ఎదురయ్యే ప్రమాదానికి ఇండోనీషియాలోని అల్లర్లు మరో హెచ్చరిక.

ఎం. శివరాం

హాయ్యర్ సెకండరీ (మల్టిపర్పస్) స్కూలు సర్టిఫికెట్ ఫలితాలు

హైదరాబాద్, మే 23

గత మార్చి,ఏప్రిల్ నెలల్లో జరిగిన హాయ్యర్ సెకండరీ (మల్టిపర్పస్) స్కూలు సర్టిఫికెట్ పరీక్షల్లో ఉత్తీర్ణులయినవారి క్రమసంఖ్య కిందట ఇవ్వబడుతున్నది.

ప్రథమ శ్రేణి

డిస్టింక్షన్‌తో స్కాలరుషిప్పులు పొందినవారు:

3596 చంద్రశేఖర్ కె. మహబూబ్ కాలేజి హాయ్యర్ సెకండరీ మల్టిపర్పస్ స్కూలు నిజాంబాదు).

1303 కాశీవిశ్వనాథం. ఆర్. ఎ. బి. ఎం. హైస్కూలు మచ్చివాడ వరంగల్).

3599 నాగరాజన్ వి. ఆర్. (మహబూబ్ కాలేజి హాయ్యర్ సెకండరీ మల్టిపర్పస్ స్కూల్).

95 494 691 734 90 829 31 36 47 48 66 85 86 87 88 89 90 91 92 921 23 24 75 87.

1003 7 52 54 95 96 1101 6 15 23 24 28 29 41 44 61 62 67 1230 37 44 47 55 58 62 1300 13 17 78 1412 21 43 1507 8 10 12 14 29 32 34 42 56 97 1601 5 44 45 46 58 63 77 78 79 1727 70 83 84 86 88 1864 94 95 96 1900 10 44 58 68 79.

2024 37 55 2140 42 48 51 54 56 83 86 95 2202 8 14 15 25 32 38 39 2440 92 93 95 96 97 2501 6 14 20 25 26 42 43 44 45 52 76 77 78 79 84 90 91 2668 2776 2831 42 45 87 2925 60.

3024 34 38 3174 77 78 80 3218 67 71 77 89 90 98 99 3300 1 6 10 30 33 40 41 49 50 58 67 69 70 71 73 75 81 83 84 85 86 3405 6 15 17 28 29 30 41 43 46 48 49 50 65 72 82 83 97 3501 22 32 45 51 63 72 73 79 80 85 88 95 98 3600 1 7 11 12 39 41 43 47 53 54 58 61 74 78 79 82 86 93 95 96 97 3706 9 11 12 15 17 26 27 39 42 43 44 57 61 64 65 67 69 70 71 74 76 80 89 90 91 94 96 97 98 3800 2 3 7 9 11 12 13 15 16 17 26 30 32 35 36 45 51 52 53 54 55 56 57 58 59 65 67 68 71 74 76 78 79 80 86 90 91 93 94 95 96 97 99 3905 30 44 51 62 63 66 69 72 77 81 92.

4592 97 98 4680 81 4739 4809 4950 5411 13.

రెండవ తరగతి

1 5 16 18 19 20 23 36 38 57 58 59 61 62 63 64 65 66 112 18 22 30 41 42 50 51 53 54 56 57 58 59 63 66 68 69 73 75 76 77 79 88 91 92 97 98 99 204 8 9 10 12 19 34 35 37 42 48 49 55 59 76 82 88 93 341 45 48 61 78 85 88 92 406 9 17 18 19 26 31 33 40 45 46 72 73 74 80 86 88 93 95 96 97 508 19 20 28 66 67 76 87 88 89 90 91 94 95 97 98 601 3 4 5 6 8 9 14 22 23 24 26 27 28 30 31 32 41 55 59 60 65 68 79 81 82 86 87 88 89 90 92 93 94 65 99 700 2 21 25 26 28 29 32 33 85 37 38 40 41 42 46 49 50 54 55 56 57 63 66 67 72 74 76 77 78 82 83 84 85 86 89 92 95 96 97 98 800 5 7 24 25 26 39 50 51 52 60 62 64 73 84 93 94 95 96 97 98 99 900 1 4 5 6 22 25 26 28 29 30 31 32 33 34 35 36 40 41 44 45 56 58 62 67 68 71 73 74 76 86 96 97 1000 1 6 8 9 10 13 16 17 20 21 22 23 24 26 27 28 30 44 56 57 58 59 72 83 91 92 94 97 98 99 1104 8 12 13 14 16 17 19 20 25 26 27 31 32 34 35 38 39 46 47 51 54 56 58 59 60 66 68 69 70 71 76 77 80 81 82 89 96 1202 3 9 10 16 17 22 23 26 31 32 34 35 38 39 46 48 54 59 66 69 70 72 73 77 81 84 85 88 89 92 94 95 96 97 1301 2 4 6 8 9 10 11 12 14 16 18 19 20 23 24 25 26 29 31 32 35 36 39 40 44 45 51 56 59 60 63 64 65 66 67 68 69 70 71 72 73 74 76 77 79 80 81 82 83 84 86 88 89 91 92 1400 1 5 8 13 15 18 19 20 22 23 27 28 32 41 45 46 48 49 51 52 53 54 57 62 63 64 72 73 94 98 1502 5 9 11 13 15 23 24 25 30 31 35 36 37 38 43 45 46 47 48 49 51 52 53 55 57 59 62 68 76 77 78 80 82 83 84 89 90 95 98 99 1617 18 27 31 32 33 35 42 51 52 53 55 60 61 62 66 67 68 71 73 74 75 76 85 90 94 95 96 1701 4 7 8 10 12 17 18 19 20 21 22 23 25 26 28 30 31 32 33 36 37 38 41 43 44 45 49 51 52 53 55 56 57 60 63 65 66 71 74 75 81 82 85 87 89 90 91 93 94 95 1803 4 5 6 7 15 16 17 18 20 21 22 31 35 36 38 45 46 49 50 56 57 61 78 86 91 98 99 1901 4 7 16 24 26 27 28 36 37 42 45 48 50 56 61 72 74 76 77 78 80 82 83 86 2001 7 13 15 29 30 31 33 34 35 36 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 58 60 65 68 69 72 74 85 86 87 88 89 91 97 2100 1 6 12 15 16 30 31 33 34 36 39 41 43 45 47 50 53 55 57 58 59 60 61 62 63 64 65 67 68 70 72 74 78 80 85 88 89 90 91 92 93 94 96 98 99 2200 3 5 7 13 16 17 21 24 27 28 29 30 33 34 35 36 40 42 43 44 46 48 57 63 72 73 76 81 87 93 95 96 97 2302 9 15 16 19 20 21 22 23 24 25 26 27 29 31 32 34 44 48 58 62 64 65 67 68 69 70 71 78 88 89 93 95 96 97 2402 3 10 21 22 23 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 43 44 45 53 54 58 65 66 68 69 70 71 81 82 83 84 88 89 90 91 94 98 99 2500 2 3 4 5 7 8 9 10 11 13 15 17 21 22 23 27 30 31 38 39 40 46 49 53 54 75 80 83 85 86 89 95 96 97 98 99 2601 2 3 5 6 8 10 11 15 18 20 24 26 29 30 33 34 35 36 37 38 39 41 72 93 2709 13 14 67 74 75 77 78 79 80 82 97 2801 15 27 30 37 38 39 61 71 72 73 94 98 2900 8 10 16 22 24 26 35 38 41 43 51 52 53 58 80 81 82 86 91 95 97.

(చివరిపేజీ చూడండి)

ఇవ వారం!

హన్నా ఫిల్మ్స్

రుస్తుమ్ ఇ బాగ్‌దాద్

తా: ధారాసింగ్. చంద్రశేఖర్, విజయచౌధరి, షకీరాసుబా భూపాలి.

భగవాన్:

దర్శకత్వం: బి. జె. పాటిల్

సంగీతం: ఎస్. దత్త

రాయల్- హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

మరియు విజయలక్ష్మి- అమీర్‌పేట

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

15వ వారం

మీ అభిమాన నటవర్గం అంతా మిమ్ముల కవ్వించి, నవ్వించు ఉత్తమ చిత్రం.

నవకేతన్స్:

తేరే ఘర్ కె సామ్నే

నిర్మాత: దేవానంద్.

సంగీతం:

ఎస్. డి. బర్మన్.

తా: దేవానంద్, నూతన్, ప్రవీణ్ చౌధరి, రషీద్‌ఖాన్, ఓంప్రకాశ్, హరీంద్రనాథ్ ఛట్టోపాధ్యాయ, ప్రతిమాదేవి, రాజేంద్రనాథ్.

లిబర్టీ బషీర్‌బాగ్ — ప్

ఏ వీ - జగత్తు

(మా సినిమా ప్రతినిధి)

విజయవంతమైన తెలుగు తారల ప్రదర్శనలు

మన దేశమీద చైనా దాడి జరిగిన తరువాత ఏడు నెలలకైనా మద్రాసులోని 9 తెలుగు చలనచిత్ర ప్రముఖులు కదిలివచ్చి, జాతీయ రక్షణ నిధి సేకరణకు తోడ్పడే ప్రదర్శన లివ్వడం-ముఖ్యమంత్రికి కోపం వస్తుందనో లేదా వచ్చి ఏదో-జరిగినప్పటికీ కళాత్మకంగా ప్రయోజనాత్మకంగా విరోధాత్మకంగా ఉండి విజయవంతం కావడం ముదావహం. ఈ నెల 17వ తేదీన పరేడ్ మైదాన్‌లో నిర్వహింపబడిన ఫిలిం తారల ప్రదర్శనలు వాల్గు గంటల పాటు ప్రేక్షకులకూ సంతృప్తికలిగించాయి, రక్షణనిధినీ పెంచి చగలిగాయి. మీడియా మిక్సింగ్ మన చలనచిత్ర పరిశ్రమమీద ఒక అభిమానాన్ని గౌరవాన్నీ పాదించుకోగలిగాయి,

ప్రముఖ ఫిలిం తారలు వాళ్ళ హంగు దారుల తో యీ ప్రదర్శనలకై పర్యటించడ తో-క్వీనర్ శ్రీ పి. పుల్లయ్యగారు పిర్కొన్నట్లు-మద్రాసులో ఫిలిం పరిశ్రమ కొన్నాళ్లు స్తభించిపోయిన మాట వాస్తవం. ఎలాగూ పరిశ్రమ కొన్నాళ్లు స్తభించిపోయింది కనుక అంజలి, భానుమతి, జి. వరలక్ష్మి వంటి మిగిలిపోయిన ముగ్గురు నల్గురు ముఖ్యులు కూడా వచ్చిఉంటే మరి తబాగు దేది. కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ప్రజానాట్య మండలి ద్వారా నాటకరంగస్థలంలో సామర్థ్యం సంపాదించి యిప్పుడు చలనచిత్ర రంగంలో స్థిరపడిపోయిన వాళ్ళెవ్వరూ-ఒక్క మిక్కిలినేని మినహా-యీ ఫిలిం తారల బృందంలో కలిసిరాలేకపోవడం గమనించవలసిన అంశంగానే అనిపించింది. అన్నట్లు-తెలుగు ఫిలిం పరిశ్రమ తొలి దినాల్లో యీ నాటిపలె ప్రతివారికీ సుపరిచితులైన నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, జగ్గయ్య లవంటి హీరోలు ఎవ్వరూలేరు. ఆ నాడు ఫిలిం పరిశ్రమ దైన్యతో ముందుకువచ్చి వేషాలువేసిన హీరోయిన్ల వల్లనే స్థిరపడి దని చెప్పవచ్చు. రామతిలకం, కాంచనమాల, కన్నాంబ శాంతకుమారివంటి నటీమణులేతప్పఆరోజుల్లో జ్ఞాపకంఉంటే హీరోలు లేరు. కన్నాంబ యీ ఫిలిం తారల బృందంతోపాటు రావడంతో తెలుగు ఫిలిం పరిశ్రమ తొలి హీరోయిన్లకు కూడా సముచిత ప్రాతినిధ్యం లభించినట్లయి ది.

తారలు ప్రదర్శించిన నాటికలు కూడా దేశభక్తి ప్రబోధకాలుగాఉండి ఈ ప్రదర్శనలకు విరోధ ప్రాధాన్యమే కాక ప్రయోజన గణ్యతను కూడా సాధించాయి. శ్రీ పింగళినాగేంద్ర రావు రచించిన "దేశంకోసం" నాటిక సాంఘిక స్వరూపంలో అభిజాత్యస్వవితమైన వీరస్ఫూర్తిని తెలిపి ది. అన్ని నాటికల్లోనూ ఉత్తమంగా ఉంది. పాల్గొన్న వారంతా న్యాయం చేకూర్చారు. తర్వాత ప్రేక్షకుల్ని తన్మయుల్నిచేసి ఆకర్షించుకొన్న నాటిక శ్రీ కె. జగ్గయ్య వ్రాసిన "రక్తతర్పణ" ఇందులో నేపాల్ కొండజాతుల వాతావరణం పరిపోషింపబడి ది. ఈ నాటిక ప్రయోక్తగా నటిగా జమున చూపిన ప్రతిభ ప్రశంసనీయం. వైనా వైనికుడుగా పదస్వనాథుడుగా తగినంగా కనిపించి పాఠనిపించుకున్నాడు. శ్రీ పాలగుమ్మి పద్మరాజు రచించిన "అజ్ఞాతవీరులు" సాంఘిక స్వరూపాన్నే సంతరించుకున్న మెటిమెంటల్ నాటిక. నేపాలంలో ఉన్న తన కుమారుని మృతి వార్త తెలిసి కూడా ఆ సంగతి తెలియకుండా తమకు అతిథిగా వచ్చిన కుమారుని స్నేహితుడైన మరొక తెలుగు సైనికుని నిజంగు జెతో మర్యాదచేసిన వంగి కుటుంబ సభ్యులుగా ఎస్. వి. రంగారావు, కన్నాంబ, సావిత్రిచూపిన నటన మరువరానిది. ఈ వంగి కుటుంబ తెలుగు దేశంలో చాలాకాలం ఉన్నట్లు కథలో చెప్పబడి ది. వంగిపాత్రలు తెలుగును ధారాళంగా మాట్లాడుతున్నా యేమిటని ఎవరూ కొంటె ప్రశ్న వేయకుండా చేయడంకోసం పెట్టిన చెలికత్తె దానికి పేరే ప్రయోజనం లేదనిపిం చింది. అతిగ్లామర్ నాటకమనుండి ఒక సీమ "దేశభక్తి"గా ప్రదర్శించారు-ఇది చారిత్రక నాటకావతరణంతో కాస్ట్యూమ్స్ స్థానాన్ని ఆక్రమించి ది. ఇక "బంగారుటకు" నాటిక హాస్యరసాన్ని పోషించి ది-కేవలం నవ్వులే, నవ్వులకోసం పెట్టిన నాటికకాదు.

"తొంగాటకం," "దేశభక్తి" నాటికలకు మాత్రమే ప్రాంప్టింగ్ వినిపించి ది. మిగిలినవన్నీ సమర్థవంతంగా కళాప్రతిభతో ప్రదర్శ చబడ్డాయి. తారలు ప్రదర్శించిన ఐదు నాటికల్లో వంతమైన పథకాల్ని ప్రతిపాదించారు. రేడియోప్రచార యత్నాలలో హాలీవుడ్ చిత్రాలన్నీ సైనికానుభవాల కథా ప్రాతిపదికలమీదనే తీయబడినట్లుగా కొన్నాళ్లు మనదేశ లోనూ నిర్మాతలు పవిత్రతానికై నా దేశరక్షణ-సైనికదళల నిధికాన్ని విధిగా ప్రాతిపదిక చేసుకోవాలని రాజకపూర్ అభిప్రాయం వెల్లడించారు. అభిప్రాయం-వెల్లడించడమేకాదు భారత సైనికదళ కృషిని రూపొందిస్తూ సోదరుడు శశికపూర్ నాయకుడుగా (నేవల్ ఆఫీసర్) ఒక చిత్రాన్ని తీయదలిచానని కూడా చెప్పాడు. సైనికకథా ప్రధానమైన చిత్రాలునిర్మించడానికి ప్రభుత్వ సాయుధదళాలశాఖలవారిను డి నిర్మాతలకు తగుసూచికతిక, దృశ్య చిత్రీకరణ కృషిలోల్లో సహాయ సహకారాలు లభించేట్లు ఉత్తర్వులు కూడా అవసరమని రాజకపూర్ ప్రధానమంత్రికి సూచించాడు.

బొంబాయి తారల్లాగే మద్రాసు సినీరంగమనుండి కొందరు రెండవ శ్రేణిగా పర్యటి అటు పరిశ్రమనూ స్థానీయకు డా ఇటు దేశరక్షణ దీక్షనూ తారాబలాన్నీ అందిస్తూ పరిశ్రమమీదనే కాక పరిరక్షణమీదకూడా శ్రద్ధాసక్తుల్ కనబరచడం కళాకారులనుండి దేశం ఆశించవలసిది కాదా?

హైద్రాబాద్‌లో అక్కినేని స్థిరనివాసం

తెలుగుతెర కథా నాయకుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఆ మధ్య రవీంద్రభారతిలో జరిగిన "కథానాయకుడి కథ" ఆవిష్కరణోత్సవంలో ప్రకటించిన మేరకు మేనెలలో హైద్రాబాదులో స్థిరనివాసం ఏర్పరచుకున్నారు: ఆయన అన్నపూర్ణాయూనిట్ ముఖ్యులతోపాటు పంజగుట్టలో శాశ్వతాలిక వసతి కుదుర్చుకున్నారు. స్టిల్స్‌సత్యం కూడా హైద్రాబాదులోనే స్థిరపడుతున్నట్లు తెలుస్తున్నది. నాగేశ్వరరావు నటిగానే ఏర్పరిచాలైనా ఇక హైద్రాబాదులోనే నిర్మించాలి-రావడం భాయ్. పారిశ్రామికవేత్తగా హైద్రాబాదుకు మకాం మార్చిన నాగేశ్వరరావుకు మద్రాసు ఫిలింఛాంబర్స్ అసోసియేషన్ వారు మే 12న ఘనమైన విందొకటి ఏర్పాటుచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. అరుణాచలం, టెమినీ గణేశన్, చిత్తూరు వి. నాగయ్య ప్రశంసించారు. నాగేశ్వరరావుకు అసోసియేషన్ తరపున తిరుపతి వేంకటేశ్వరుని చిత్రపటం బహూకరించారు.

నాగేశ్వరరావు 20 ఏళ్ళు మద్రాసులో గడిపారు.

తెలుగు బొబ్బిలిలో తమిళ నటుడు

మద్రాసు సినిమా రంగంలో ఇంతవరకూ తెలుగు తారలు తమిళ చిత్రాలలో నటించడమే పరిపాటిగాని, తమిళ తారలు తెలుగుతెరఎక్కలేదు. (డబ్బింగుల్లోతప్ప) కాని ప్రముఖ తమిళ నటుడు ఎం.ఆర్. రాధ ఇప్పుడు తెలుగులో నిర్మించబడే "బొబ్బిలి యుద్ధం" చిత్రంలో హైదర్ జంగ్‌గా నటించి కొత్త సంప్రదాయానికి నాంది పలకబోతున్నాడు. ఈ మధ్యనే విజయవాడలో ఎం.ఆర్. రాధనకు సన్మానం కూడ జరిగింది.

బొబ్బిలియుద్ధం చిత్రానికి నిర్మాత, దర్శకుడు, వెంగళరాయ సాంప్రదాయ సీతారామ; ఇప్పటికీఆరురీళ్లు పూర్తయినట్లు తెలుస్తున్నది. మ్యూజిక్ ఎస్. రాజేశ్వరరావు, ఇదులో రామారావు, రంగారావు, రాజనాల, ముక్కామల, డా॥ రాజారావు, భానుమతి, జి ముని, బాలసరస్వతి కూడా నటిస్తున్నారు.

ఆపరేటర్ అక్కర్లేని ఆటోమాటిక్ సినిమా

మనిషి అవసరమే అక్కర్లేకుండా అన్నిపనులూ విద్యుచ్ఛక్తి ఏర్పాట్లతో జరిగిపోయే పూర్తి ఆటోమేటిక్ సినిమాహాలు ఒకటి ప్యారిస్‌లోని అర్లిబీ మా నాట్ర యంలో ప్రారంభించబడి ది. బాక్సాఫీసులోకూడా ఎవరూ ఉండరు. నాణెంవేస్తే టికెట్ వస్తుంది. వెంటనే ఒకచక్రంలో అక్కడే హాలులోని సీట్లన్నీ కనిపిస్తాయి, ఖాళీగా ఉన్న సీట్లను చూసుకొని ప్రేక్షకుడు వెళ్ళి కూర్చోవచ్చు. ప్రొజెక్టర్లుకూడా వాటంతటఅవే పని చేస్తాయి; రీల్స్ కూడా అవేమార్చుకుంటాయి, రీవైండ్ చేసుకుంటాయి. హాల్లో లైట్లు వాటంతటఅవే ఆరిపోతాయి, సినిమాకాగానే తెలుస్తాయి; టైమ్‌కు తెరతెరవబడి తెర కూడా అదే తొలగిపోతుంది. ఒక్కవ్యక్తి ఉండి సమయానికి ఒక్క స్విచ్చుపుట్టగానే మొత్తం సినిమాఅంతా దానంతటఅదే నడిచిపోతుంది, ఇందులో వ్యక్తి ప్రమేయమే అక్కరలేదు,

భగత్‌సింగ్‌పై ఫిలిం

భారత విప్లవవీరుడు భగత్‌సింగ్ జీవిత ఆధారంగా ఫిలిం తీయడానికి కె.పి.ఎ. ముదలియార్ అనే నిర్మాత సన్నాహాలు పడుతున్నారు. హిందీ, పంజాబీ భాషల్లో ఈ చిత్రంలో మనోజ్‌కుమార్ ప్రధాన భూమిక పోషిస్తాడు. సంగీతం నౌషాద్ సంగీతం కూరుస్తాడు. దీనికి దర్శకుడు ఎస్. రాంశర్మ, నిర్మాత కేవల్ పి. కాశ్యప్.

బెర్లిన్‌కు సాహెబ్ బీబీ

గురుదత్ నిర్మించిన సాహెబ్ బీబీ బాంగులాం చిత్రాన్ని బెర్లిన్‌లో జరిగే 13వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి భారత కథాచిత్రంగా పంపడానికి కేంద్ర ప్రభుత్వ సమాచారశాఖ నిర్ణయించి ది. బెర్లిన్ చలనచిత్రోత్సవం జూన్ 21న ప్రారంభమౌతుంది.

సాహెబ్ బీబీ బాంగులా చిత్రం యీవరకే 1962లో ఉత్తమ హిందీ చిత్రంగా రాష్ట్రపతి రజత పతకాన్ని సాధించింది ఈయేడాది హోలీరోజు జరిగే విదేశచిత్రాల ఆస్కార్ బహుమతిపోటీకి కూడా పంపబడుతున్నది. గురుదత్ ఈ చిత్రానికి జర్మనీలోనే జర్మన్ భాషయందు సబ్‌టైటిల్స్ సమకూర్చాలనికూడా తలపెట్టారు.

కువైత్‌లో మన చిత్రాలు

కువైత్‌లో 13తెలుగు చిత్రాలు తెలివిజన్ స్టేషన్ ఏర్పాటుచేశారు, ఈ తెలివిజన్ ప్రసారాలద్వారా వైలకు రెండు భారతీయ చిత్రాలను కువైత్ ప్రజలు చూస్తున్నారు. భారతీయచిత్రాలపట్ల కువైత్ ప్రజలు మోజు చూపుతున్నందున 86 భారతీయ చిత్రాలను కొనడానికి అట్లాస్ కమిషన్ అను కువైత్ సంస్థ తగువున హాసన్‌మహ్మదు అను నాతను బొంబాయి వచ్చి వెళ్ళారు. కువైత్‌లో 95శాతం మందికి తెలివిజన్ సెట్లు ఉన్నాయట, 80 శాతం ప్రజలకు హిందీ, ఉర్దూలు బాగా తెలుసుకట. ఇప్పటికే కువైత్‌కు ఆన్, మదర్ ఇండియా, గంగా-జమున, మొగలేఆజం మున్నగుచిత్రాలు అనేకడాక్యుమెంటరీలు సఫలం చేయబడ్డాయి.

కువైత్‌లో భారత నర్తకుల పర్యటనకూడా ఏర్పాటు చేయాలని ప్రయత్నాలు సాగుతున్నాయి. అట్లాస్ కమిషన్ ప్రతినిధి ఈ సందర్భంగా గోపికృష్ణ, తారా చౌదరి, మనుమతి మున్నగువారిని కలిశాడు.

మేరే హంసఫర్

గుల్షన్ నందా నవల ఆధారంగా ఎ.ఎల్.ఇ, ప్రొడక్షన్స్‌వారు (ఉమాశంకర్ నిర్మాత) తీస్తోన్న ఫిక్షన్ చిత్రం మేరే హంసఫర్‌కు గత వారంలో ప్రారంభోత్సవం జరిగింది. రాంపూర్ బేగం నవాబ్‌జాదా కామెరాస్విచ్ ఆన్ చేసింది, బొంబాయిలోని మొనాకో కాన్సుల్ జనరల్ క్లాపర్ బాయ్‌గా వ్యవహరించాడు. హృషీకేశ్ ముఖర్జీ దర్శకత్వాన తయారయ్యే ఈ చిత్రానికి పటేల్ ముఖరశర్మ సంభాషణలు వ్రాస్తున్నాడు. సహీర్ పాటలకు రోషన్ సంగీతం కూరుస్తాడు.

ఇందులో మీనాకుమారి, రాజ్‌కుమార్ ప్రధానపాత్రధారులు. బాలతారలు ఫరీదా, బాబ్లూలు, మహమూదు తదితరులు గూడా నటిస్తారు.

అశోక్-ప్రదీప్ చిత్రాలు

అశోక్‌కుమార్, ప్రదీప్‌కుమార్‌లు ప్రధాన భూమికలు ధరించిన "ఉస్తాదుకే ఉస్తాదు" చిత్రం పూర్తి కావస్తుండగానే మళ్ళీఅయిద్దరూ ప్రధానభూమికలు ధరించే మరొకనిర్మాణానికి తయ్యారీ సాగుతున్నది, ఫిల్మిస్థాన్ స్టుడియోసులోగత వారమే ఈ రెండోచిత్రం షూటింగు ప్రారంభమైంది, మొదటి షాట్‌లో కెమెరామీద కెమెరాఫోకస్ అయింది. కెమెరామ్యాన్ క్లాపర్ బాయ్‌గా వ్యవహరించగా ఎ. కె. నదియాదువాలా స్విచ్ఆన్ చేశాడు. జానీవాకర్ గూడా ఇందులో నటిస్తాడు.

ఉస్తాదుకే ఉస్తాదులో అశోక్ ప్రదీప్‌లతోపాటు షకీల, జానీవాకర్, మెహెక్, షేక్ ముక్తారులు నటించారు.

డిలక్స్ ఫిలింస్ కొత్త చిత్రం

డిలక్స్‌ఫిలిమ్స్‌వారి 5వ చిత్రం-ఇంకా పేరు పెట్టలేదు. దర్శకత్వాన వేగంగా తయారవుతున్నది. నిర్మాత మోహన్ సెగల్ ఈ చిత్రానికి ప్రథమస్థాయి తారలను బుక్ చేశాడు. వహీదారెహమాన్, విశ్వజిత్‌లు ప్రధానపాత్రలు ధరిస్తున్నారు. నాజ్, రాజేంద్రనాథ్, సబితాచటర్జీ, మదన్‌పురీ, జగదీప్, మధుమతి, జ్ఞానీ, లలితాఫొవర్లు కూడా ఉన్నారు. కల్యాణ్‌జీ ఆనంద్‌జీ సంగీతం సూరుస్తున్నారు. సీతారామ్ యిటీ షెట్టింద షూటింగ్ సాగి ది. వహీదారెహమాన్ తండ్రి డాక్టర్‌గా జ్ఞానీ పాత్రధారుగా రాజేంద్రనాథ్‌లు సెట్‌మీద పని చేశారు.

సంత్ పౌర్ సవేరా

నిర్మాత పారశిందాల్ ఎస్. జె. ఫిలిమ్స్ తీస్తున్న సంత్ పౌర్ సవేరా చిత్రంలో రెండు పాటల్ని యీమధ్య దర్శకుడు వృషికేశముఖర్జీ చిత్రీకరించాడు. లతామంగేష్కర్ పాట పాడగా మీనాకుమారి నటించి ది. శంకర్, జైకిషన్‌ల సంగీతం, శైలేంద్రహస్రత్ జైపురీల పాటలు విశేషార్షణ. ఈ చిత్రానికి కారణాసిలో షూటింగ్ సాగింది. చిత్రంలో గురుదత్ మెహమూద్, శోభాఖోటే, మన్‌మోహన్‌కృష్ణ నటిస్తున్నారు. జగదీశ్ కవ్వర్ కథ ఆధారంగా తీస్తున్న ఈ చిత్రానికి ఆయనే సంభాషణలు వ్రాశాడు.

కిశోర్‌కుమార్ సర్వస్వం

నర్వమూ తానే చూసుకుంటూ కిశోర్‌కుమార్ నిర్మిస్తున్న "దూర్ గగన్‌కిచావ్" మే చిత్రం షూటింగ్ మోహన్ స్టుడియోస్‌లో సాగుతున్నది బెంగాలీ తార సుప్రియాచౌదరి హీరోయిన్‌గా నటిస్తున్న యీ చిత్రం కిశోర్‌కుమార్ సర్వస్వం అనవచ్చు. ఎందుకంటే ఈ చిత్రానికి నిర్మాత, దర్శకుడు, రచయిత, హీరోపాత్రధారి సంగీత దర్శకుడు కిశోర్ కుమారే. కిశోర్ కుమారుడు అమితకుమార్ కూడ నటిస్తున్నాడు. చిత్రంలో నానా పల్సీకర్, రాజ్‌మెహ్రా, హీరాలాల్, లీలామిశ్ర, శశికళ, జీవనకళ, మోనీ చటర్జీ మున్నగువారు కూడ ఉన్నారు.

ఆల్ట్రా స్కోప్‌లో తొలి డాక్యుమెంటరీ

కేంద్రప్రభుత్వ "రేడియో" సమాచార మంత్రిత్వశాఖ తాలూకు ఫిల్మ్సు విభాగం యిటీవల మరో డాక్యుమెంటరీ చిత్రాన్నిగూడా తయారుచేసింది. దీనిలో వ్యాఖ్యానం వుండదు. దీనిలో ఋతువుల శోభ ప్రదర్శిం చబడుతుంది. అనుగుణంగా సంగీతం వినిపిస్తుంది. దృశ్యాలు కనిపిస్తాయి.

విజ్ఞాన విశేషాలు

సూర్యపరిశీలన

సూర్య రశ్మి, సూర్యుని వేడిమి లేకుండా భూమిమీద ప్రాణి ఉద్భవించడంగాని, అభివృద్ధిచెందడంగాని జరిగేదికాదు. అందుచేత సూర్యునికి భూమికిగల సంబంధము ఎటువంటిదో తెల్సుకోడము నేటి ఖగోళ, భూగోళ శాస్త్రజ్ఞులకు అత్యంత ముఖ్యమైన సమస్య.

గత మూడు సంవత్సరాలుగా సోవియట్ యూనియన్‌లో 13 నక్షత్రి పరిశోధక-నిలయాలలోను, ప్రత్యేక కేంద్రాలలోను-సూర్య పరిశీలన బాగా జరుగుతోంది, సోవియట్ యూనియన్ విశాలమైన దేశంకావడంచేత ఆదేశములో సూర్యుడు రోజుకి 18 గంటలు కనబడతాడు. అపరిశీలనలు సూర్యుని భౌతిక పరిస్థితిని గురించి అద్వితీయమైన సమాచారాన్ని అందజేస్తున్నాయి.

సూర్యుని జ్వాలలు

సూర్యుని నుండి వెలువడేజ్వాలల పరిశీలనవల్ల తెలిసినదేమంటే గత కొన్ని కోట్లసంవత్సరాల నుంచీ సూర్యుడు దాదాపు ఒకే పరిమాణములో కాంతిని, వేడిమిని ప్రసరింపజేస్తున్నాడు. దీనికి సంబంధించినంతవరకు సూర్యుడు చలనంలేనివాడే నని చెప్పాలి. కాని సూర్యునినుండి వెలువడే అగోచరమైన కాంతి ప్రసారాలను,శక్తియుతమైన రేణువుల ప్రసారాలనుచూస్తే సూర్యుడు చలనంగల నక్షత్రమని అనవలసి వుంటుంది. ఎందుచేతనంటే,ఈప్రసారాల తీవ్రత ఒక క్రమంప్రకారం మారుతూవుంటుంది. ఈ మార్పు గత 200 సంవత్సరాలుగా సుమారు ఎక్కువగా కనిపిస్తోంది.

సెవెర్నీ సిద్ధాంతం

సూర్య జ్వాలలను గురించిన పరిశోధనలలో ప్రొఫెసర్ ఆండ్రీ సెవెర్నీ నాయకత్వాన క్రిమియాలోని ఖగోళ పరిశోధనాలయంలో అత్యంత ముఖ్యమైనకృషిజరిగింది. ఆధునిక ఎలెక్ట్రానిక్ పరికరాలతో అమర్చబడిన ప్రభ్మాండమైన దూరదర్శిని-ద్వారా సూర్యుని లోని అయస్కాంతరంగాలను పరిశీలించి రికార్డుచేశారు. సూర్యుని ఉపరిభాగంలో జరిగే మార్పులను ఎప్పటికప్పుడు ఫోటోలు తీశారు.

వాటినిబట్టి సెవెర్నీ ఇలాసిద్ధాంతీకరించాడు. సూర్యుని ఉపరిభాగములో శక్తిమంతమైన అణువులతోను, స్వేచ్ఛాయుతమయిన ఎలెక్ట్రానులతోను కలిసి, కొన్నివేల డిగ్రీలపరకూ వేడెక్కిన ఒక రకమయిన వాయుపదార్థమువుంది. సూర్యుని ఉపరిభాగములో వుండే అయస్కాంత రంగాలు ఒక్కొక్కప్పుడు కుదించుకుపోతాయి. దానిఫలితంగా ఆ వాయువులో కొన్నిభాగాలు 8 కోట్ల డిగ్రీలవరకూ కూడ వేడెక్కుతాయి.

ఆవేడిమివల్ల అక్కడి అణువులలోమార్పువచ్చి బరువైనహైడ్రోజన్ (దీనిని డూటెరియం అంటారు) అణుసముదాయంఏర్పడి ప్రభ్మాండమయిన శక్తిని విడుదలచేస్తుంది. అలా విడుదలయ్యే ఒక్కొక్క జ్వాలకోటి హైడ్రోజన్ బాంబులతో సమానం.

అంతరిక్షయాత్రికులకు అతిముఖ్యం

ఈ పరిశీలన అంతరిక్ష యాత్రికులకు అతిముఖ్యం. ఎందుచేతనంటే ఈజ్వాలలవల్ల రేడియోప్రసారాలు దెబ్బతినడం మేగ్నెటిక్ తుపానులు రావడం, భూమికి దగ్గర కాస్మిక్ కిరణాల సాంద్రత ఎక్కువవడం సంభవిస్తాయి. వారు వాటినుండి తగురక్షణ తీసుకోవలసివుంటుంది.

భూమివయస్సెంత?

భూమి వయస్సెంతో తెలుసుకోడానికి పరిశోధకులు చాలాకాలమునుంచి ప్రయత్నిస్తున్నారు. 18 వ శతాబ్దంలో ఫ్రెంచి ప్రకృతిశాస్త్రజ్ఞుడు, జార్జిబఫన్, కొన్ని పరిశోధనలు జరిపి, భూమివయస్సు 75వేల సంవత్సరాలని అంచనావేశాడు. కానీ భూమి వయస్సు. ఇంకా ఎక్కువే అయివుండాలి.

డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని బట్టి భూమిమీద ప్రాణులు కొన్ని కోట్ల సంవత్సరాలనుంచే వుంటున్నాయని తెలుస్తోంది. ఖండాంతర్భాగాలు భూమిని కడిగిలెవ్వే సముద్రపు నీటిలో ఉప్పు పేరుకోడానికి పట్టేకాలాన్ని బట్టి భూమి వయస్సు తెలుసుకోడానికి ప్రయత్నాలు జరిగాయి. ఇదిఅంత సరియైన పద్ధతి కాకపోయినా, దాని ప్రకారం భూమివయస్సు 55కోట్ల సంవత్సరాలుంటుందని అంచనా వేయబడింది.

సీసపు పద్ధతి

20వ శతాబ్దంలో అణుశాస్త్ర పరిశోధనలో కొత్త కొత్త సంగతులు తెలుసుకోబడ్డాయి. క్యూరీ దంపతుల పరిశోధన ఫలితంగా, శాస్త్రజ్ఞులు, రేడియో యాక్టివ్ పద్ధతులనుపయోగించి, భూమివయస్సును ఇంకా సరిగా తెలుసుకోడానికి అవకాశాలు ఏర్పడ్డాయి. రేడియో యాక్టివ్ పదార్థాలు నశిస్తూ కొత్తపదార్థాలుగా రూపొందుతూ వుంటాయి. ప్రతి పదార్థానికీ ఈనశింపు ఎంతవేగంతో జరుగుతూ వుంటుందో నిర్ణయించబడింది. ఆవిధంగా రేడియో యాక్టివ్ యురేనియం, సీసంగా మారడానికి పట్టేకాలము తెలుసుకున్నారు. ఒక రాయిలో ఎంత యురేనియంవుంది, ఎంత సీసం ఏర్పడివుంది, అనేవాన్నిబట్టి ఆ రాయి వయస్సును తెలుసుకోవచ్చు. భూమిమీదవుండే అతి పురాతనమైన రాయివయస్సు 350కోట్ల సంవత్సరాలని తేలింది. దానిని బట్టి భూమివయస్సు అంతకంటె ఎక్కువే అయివుండాలి.

సూర్యకుటుంబంలో గ్రహాలుగా ఏర్పడే కాస్మిక్ ధూళి 500 కోట్ల సంవత్సరాలనుంచీ వుంటోందని తెల్సుకోబడింది. దీనిని బట్టిభూమివయస్సు 350-500 కోట్ల సంవత్సరాల మధ్య వుండవచ్చు.

పొటాసియం పద్ధతి

